నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం 8-3-2024
పేజీలు 12



-కార్లు మార్చినట్టు భార్యలను మార్చేస్తాడు -చంద్రబాబు పేరు చెబితే మోసాలు గుర్తొస్తాయి-మహిళల పక్షపాతి మీ జగనన్న

- మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక ప్రభుత్వం

# దత్తపుత్రుడి పేరు చెబితే..
# వివాహ వ్యవస్థకే కళంకం!

- నాలుగేళ్ళలో క్కాచెల్లెమ్మలకు రూ.75వేలు అందజేసాం
- లక్షాధికారులైన మహిళల జాబితాలో ఏపీ నెంబర్ వన్
- అనకాపల్లి జిల్లా పిసినికాడ వద్ద చేయూత నిధుల విడుదల సభలో సీఎం వైఎస్ జగన్మోహరెడ్డి




2 లో



## సింహాచలం అభివృద్ధికి రూ.54.4 కోట్ల కేంద్ర నిధులు

- 'ప్రసాద్' పథకం కింద నిధులు మంజూరు- జమ్ము కాశ్మీర్ నుండి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేసిన ప్రధాని మోదీ
- సింహాచల క్షేత్రంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఏపీ టూరిజం చైర్మన్ వరప్రసాద్ రెడ్డి



2 లో

## నేడు ఆర్కే బీచ్ వద్ద మహా శివరాత్రి ఉత్సవాలు

### మాజీ మంత్రి సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు




**విశాఖపట్నం, మార్చి 7, మేజర్‌న్యూస్ :** ఏటా బీచ్ రోడ్డులో మాజీ కేంద్ర మంత్రి టి. సుబ్బరామిరెడ్డి నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాలను ఈ సారి కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 39 వ కుంభాభిషేకానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. లోకకళ్యాణార్థం విశాఖ రామకృష్ణ బీచ్ వద్ద టీఎస్సార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఉత్సవాలను ఈ మిగతా 2లో

## 24 అసెంబ్లీ...5 ఎంపీ సీట్లు కావాలి

వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్

3 లో



## 11న విశాఖకు తెలంగాణ సీఎం రేవంత్



**విశాఖపట్నం, మార్చి 7, మేజర్‌న్యూస్ :**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 11న విశాఖకు రానున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట ీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే మిగతా 2లో

## కోడ్ నియమాలపై అవగాహన తప్పనిసరి

ఎన్నికల నిర్వహణలో మీడియా పాత్ర కీలకం

రాజకీయ పక్షాలు, మీడియా వర్క్ షాప్ లో ట్రైనర్లు

**శ్రీకాకుళం, మార్చి 7,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, మీడియా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల నోడల్ అధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈవో అర్. వెంకట్రామన్ సూచించారు. జిల్లా పరిషత్ హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు సాధారణ ఎన్నికలు-2024 పై వర్క్ షాప్ గురువారం నిర్వహించారు. ఈ మిగతా 3లో



## జయహో బిసీ.. జయహో టీడీపీ, జనసేన

చంద్రబాబు, పవన్‌ల చిత్రపటానికి పాలాభిషేకం

-టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయ్ చంద్ర

**పార్వతీపురం, మార్చి 7, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వెనుకబడిన వర్గాల ఆత్మఘోష మూలాల నుండి జరిగిందని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపి బడుగు బలహీన వర్గాల వెనుకబడిన తరగతుల వెనుకబాటుతనాన్ని రూపుమాపి సమాజంలో నవ నిర్మాణం కోసం స్థాపించబడిందని నాటి నుండి నేటి వరకు ఆయా వర్గాల ఉనికి మిగతా 3లో



# దత్తపుత్రుడి పేరు చెబితే.. వివాహ వ్యవస్థకే కళంకం!



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: మహిళా సాధికారత పట్ల భారత దేశంలోని 28 రాష్ట్రాల్లో ఇంతటి చిత్తశుద్ధి చూపిన ఏకైక ప్రభుత్వం మనదే అని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా పక్షపాతి ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం నిలుస్తుంది అని అన్నారు. ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తూ, ఈ 58 నెలల్లో జగనన్న ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న అక్కచెల్లెమ్మలకు

**వరుసగా నాలుగో ఏడాది**

వైఎస్సార్ చేయూత అందజేస్తున్నారు. ఇది మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత అని, రాష్ట్రవ్యాప్తంగా మార్చి 7 నుండి 14 రోజుల పాటు పండుగ వాతావరణంలో "వైఎస్సార్ చేయూత" కార్యక్రమం మన నాయకులు నిర్వహించనున్నారని, ప్రతి సచివాలయం, ప్రతి వార్డులో అక్కచెల్లెమ్మలు ప్రతి ఒక్కరూ వారి అభివృద్ధిని తెలియజేయాలి అని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా పిసినికాడ లో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల నా ఎస్సి, నా ఎస్టి, నా బిసి, నా మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఒక తోడబుట్టిన అన్నలా, తమ్ముడిలా తోడుగా ఉంటూ, వారిని చేయి పట్టుకొని నడిపిస్తూ, ఆదాయ మార్గాలను సైతం చూపిస్తూ "వైఎస్సార్ చేయూత" ద్వారా ఏటా రూ.18,750 చొప్పున క్రమం తప్పకుండా సాయం అందజేస్తున్నామని, వరుసగా నాలుగేళ్లలో అదే అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి మొత్తం రూ. 75,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు వారికి జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ అండగా నిలబడుతున్నది మన ప్రభుత్వం..మీ బిడ్డ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది పేద అక్కచెల్లెమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ "వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి ఇప్పటివరకు మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అందించిన మొత్తం సాయం రూ.19,189.60 కోట్లు అని అన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా పొందే డబ్బును ఉపయోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛ ఒకవైపు ఇస్తూ దీన్ని చిన్న మధ్య తరహా వ్యాపారాలను నడుపుకోవడానికి, మరే ఇతర అవసరాలకు లేదా జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు వారికి వెసులుబాటు కల్పిస్తూ, మరోవైపు జీవనోపాధికి సంబంధించిన మార్గాలను సైతం చూపిస్తూ తోడ్పాటును కూడా అందిస్తున్నది మన ప్రభుత్వమే అని అన్నారు. ఇది కాక ఆసక్తి కనబరిచిన అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ కంపెనీలతో టైఅప్ ద్వారా సహకారాలు అందించి, కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకలు వంటి అనేక జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ, వ్యాపార అవకాశాలు పెంచేందుకు దిగ్గజ సంస్థలు, బ్యాంకులతో టైఅప్ చేయించి చేయూతనిస్తూ వారిని నడిపిస్తున్నది మన ప్రభుత్వమని, కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న అక్కచెల్లెమ్మలకు ఐటీసీ, హెచ్యూఎల్, పీఅండ్జీ, రిలయన్స్ లాంటి దిగ్గజ కంపెనీలతో టైఅప్ చేయించి మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మార్కెటింగ్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి వారు రిస్క్ లేకుండా వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నది మీ బిడ్డ జగనన్న ప్రభుత్వమని అన్నారు. తద్వారా అక్కచెల్లెమ్మలు నెలకు రూ.10,000లకు పైగా అదనపు ఆదాయం అందుకుంటున్నారని, ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం చేసుకోవడం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అక్కచెల్లెమ్మలకు జీవనోపాధి కల్పించడం కోసం చేయూత లబ్ధికి అదనంగా ఇప్పటికే స్త్రీనిధి, బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి రూ. 6,266.82 కోట్లకు పైగా రుణాలు అందించినది మన ప్రభుత్వం. వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా అక్కచెల్లెమ్మలకు తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందించడంతో పాటు మార్కెటింగ్ లో శిక్షణ ఇచ్చి వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతున్నది మీ బిడ్డ జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ఈ 58 నెలల్లో వివిధ పథకాల ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,77,870 కోట్లు అని, 3,80,466 మంది అక్కచెల్లెమలు ఆవులు, పాడి గేదెలు కొనుగోలు చేసుకొని లబ్ధి పొందుతున్నారు. అమూల్ తో భాగస్వామ్యం ద్వారా మార్కెట్ లో పోటీ పెరిగి పాడి రైతులకు గతంలో ఇస్తున్న రేటు కన్నా లీటర్ పాలపై రూ. 10 నుండి రూ. 22 వరకు అదనపు ఆదాయం కపోస్తున్నామని, ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం, 3,80,466 మంది ఆవులు, గేదెలు 1,34,514 గొర్రెలు, మేకల పెంపకం, 1,38,621 మంది కోళ్ల పెంపకం, 88,923 మంది ఆహార ఉత్పత్తులు, 3,98,422 మంది వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, 2,59,997 మంది అక్కచెల్లెమ్మలు ఇతర జీవనోపాధులు చేపట్టి మొత్తం 16,55,591 మంది అక్కచెల్లెమ్మలు వారి కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకున్నారని అన్నారు.

**మోసం.. మోసం.. దగా.. దగా.**

ప్రతి పక్షంగా ఉన్న చంద్రబాబుని చూస్తే దగా మోసం గుర్తుకు వస్తాయని, మూడు సార్లు సీఎం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి మహిళలను పొదుపు సంఘాల పేరుతో మోసం, దగా చేశారని విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని, దత్త పుత్రుడుని చూస్తే వివాహ వ్యవస్థకే కలంకం గుర్తుకు వస్తాయని, ఓ మాయని మచ్చగా కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడని, విలువలులేని వ్యక్తి దత్తపుత్రుడు అని అన్నారు. వీరిద్దరూ కలిసి 2014 ఎన్నికల్లో వాళ్ల ఫోటోలతో, సంతకాలు పెట్టి మరీ మానిఫెస్టో ఇంటింటికీ అందజేశారని, 14205 కోట్లు పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని మరీ రద్దు చేశారని ప్రశ్నించారు. బ్యాంకుల్లో ఉన్న బంగారు ఆభరణాలు విడిపించి ఇస్తామన్నారు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి నెలకు ఒక గ్యాస్ సిలిండర్ కు 100 రూ. కాప్పున ఏడాదికి 1200 వందలు ఐదేళ్లకు 6000 ఇస్తామని అన్నారు మరి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ తీసుకువస్తామని, ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి అనే పేరుతో 25 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తామని, బెల్ట్ షాపు రద్దు, పండంటి బిడ్డ, పేద గర్భిణీలకు పది వేలు ఇస్తామన్నారు, బడికి వెళ్ళే పిల్లలకు సైకిల్, స్మార్ట్ ఫోన్లు, మహిళా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కుటీర లక్ష్మి హామీలు ఇచ్చారని ఒక హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. నమ్మిన అక్కాచెల్లెమ్మళ్ళను నట్టేట ముంచి అప్పుల పాలు చేశారని ఎద్దేవా చేశారు. అక్టోబర్ 2016 నుంచి సున్నా వడ్డీని కూడా రద్దు చేశారని అన్నారు. గ్యాస్ సిలిండర్లకు ఐదేళ్లకు 6 వేలు సబ్సిడీ ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానపోలేదని విమర్శించారు. విజయవాడలో కాల్ మనీ సెక్స్ రాకెట్ ను నడిపించారని ఆరోపించారు. మోసం మోసం దగా దగా అమ్మవారి పేర్లను కూడా ఆట వస్తువులుగా మహా లక్ష్మి, కుటీర లక్ష్మి అంటూ వడేసారని ఇప్పుడు మహా శక్తి అంటూ కొత్త మోసానికి తెర తీశారని అన్నారు. ఆడబిడ్డ పుడితే ఇస్తాను అన్నది మోసం కదా, గర్భిణీ తల్లులకు చేసింది మోసం కదా, బడికి వెళ్ళే ఆడ పిల్లలకు మోసం, ఇల్లాలికి ఇస్తాను అన్నది మోసం కదా, పొదుపు సంఘాల మోసం కదా, బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా ఎక్కువై ఎక్కడ బడితే అక్కడే పెట్టీ ప్రజల ప్రాణాలతో ఆదుకుంది మోసం కాదా, అవ్వ తాతలకు చివరి రెండు నెలల్లో 2 వేలకు పెన్షన్పెంచి గజ మోసం చేశారని, కడుపులో ఉన్న బిడ్డ నుంచి పెద్ద వయసున్న మహిళాలకు చేసిన మోసం, దగాను ఆయన గుర్తు చేశారు.

**ఎన్నికల్లోనే బీసీలు ప్రతి పక్షానికి గుర్తుకు వస్తారు.**

కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే మాత్రమే ప్రతిపక్షాలకు బీసీలు గుర్తువస్తారని, ఎన్నికల అయ్యే వరకు వాడుకొని వదిలేస్తారని అన్నారు. 2014లో బీసీలకు 143 వాగ్దానాలు చేశారని ఏమైనా నెరవేర్చారా అంటే గుండు సున్నా అని అన్నారు. అలాంటి చంద్రబాబును, దత్తపుత్రుడును నమ్మడం అంటే కాటేసే పామును, తినేసే పులిని ఇంటికి తెచ్చుకున్నట్లే అని అన్నారు.

**మీకు మంచి జరిగి ఉంటే ఆశీర్వదించండి.**

రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 58 నెలల్లో నేను చేసింది గుర్తు చేసుకోవాలని, రాబోయే రోజుల్లో ఎన్ని మోసాలు చేసినా, మరో నెలలో ఎన్నికలు వస్తున్నాయి కేజీ బంగారం, బెంజి కారు ఇస్తామని కొంతమంది చెబుతారని వారిని నమ్మవద్దని అన్నారు. ఇద్దరి మానిఫెస్టో ముందు నుంచి ఆలోచించండి, మీకు మంచి జరిగింది అనుకుంటే నాకు సైనికులుగా, స్టార్ కాంపైనర్లుగా ముందుకు రావాలి అని కోరారు. చెడిపోయిన వ్యవస్థ మారాలి అంటే నేను ఒక్కడినే చేస్తాను, మీ చల్లని అసర్వచనాలు నా మీద ఉంటే మర్చగలుగుతాను, రాబోయే రోజుల్లో మంచి చేస్తాను అని అన్నారు.

**అనకాపల్లి పలు అభివృద్ధి పనులకు నిధులు పరిశీలిస్తాం.**

అనకాపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి అమర్నాథ్, సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఇద్దరు కలిసి లిస్ట్ ఇచ్చారని వాటి నిధుల పరిశీలించి మంజూరు చేస్తానని అన్నారు. వ్యవసాయ క్షేత్రంలో 5 కోట్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి 3 కోట్లు, రెబాక – కొప్పాక రోడ్డు విస్తరణ, అభివృద్ధికి 3 కోట్లు, తుమ్మపాల శివాలయం – బొజ్జాన్న కొండ రోడ్డుకు 4 కోట్లు, కశింకోట జగనన్న లేఅవుట్ ప్రొటెక్షన్ వాల్ 2కోట్లు లిస్ట్ ఇచ్చారని అన్నారు

# సింహాచలం అభివృద్ధికి రూ.54.4 కోట్ల కేంద్ర నిధులు

విశాఖపట్నం, మార్చి 7, మేజర్న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రసాద్' నిధులతో సింహాచలం దేవస్థానంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు , స్వదేశ్ దర్శన్ 2. పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పన కు చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు జమ్ము కాశ్మీర్ నుండి వర్చువల్ విధానంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురువారం శంకుస్థాపనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి 'ప్రసాద్' (పిలిగ్రిమేజ్ రిజువినేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) అనే పథకానికి రూపక ల్పన చేసింది. అందులో భాగంగానే సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పరిధిలో రూ.54.4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక సింహాచల క్షేత్ర ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు భాగస్వాములై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాచలం క్షేత్రాన్ని తిరుపతి స్థాయిలో అభివృద్ధికి చేయుటకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వంగా ప్రజలకు అందించాలని అన్నారు. సింహాచలం దేవస్థానం పుణ్యక్షేత్రానికి ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుంటారని తెలిపారు. సింహాచల క్షేత్ర వైభవం దేశవ్యాప్తం కావాలని, అందుకు అధికారులందరూ చిత్త శుద్ధితో పనిచేసి నిధులను సద్వినియోగం చేసుకుని వీలైనంత త్వరగా ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి వి ఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశంలో అన్ని పుణ్యక్షేత్రాలు కలిపే విధంగా ఆధ్యాత్మిక వైభవం పెంపొందించే దిశగా మంచి సంకల్పంతో ప్రధాన మోడీ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని పుణ్యక్షేత్రాలు తమ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడానికి చేస్తున్న చర్యలు ప్రసాద పథకంలో భాగంగా తీసుకుంటున్న చర్యలు వలన ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు దోహద పడుతుందనీ పేర్కొన్నారు. 'ప్రసాద్' పథకం రూ.54.4 కోట్ల కేంద్ర నిధులతో సింహాచల క్షేత్రంలో వివిధ అభివృద్ధి పనులు చేయనున్నారు. కొండ దిగువున యాత్రికులకు వసతి సౌకర్యాలు , కొత్త ఘాట్ రోడ్డు వద్ద నాలుగు బస్ షెల్టర్లు, కనీస సౌకర్యాలు, ఫుడ్ కోర్టులు, టూ, ఫోర్ వీలర్ పార్కింగ్, హరిత వనాలు, వ్యూపాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. మెట్ల మార్గంలో 1200 మెట్లు మెరుగు పరచనున్నారు. మెట్ల మార్గం వెంట నీడ ఏర్పాట్లు , మంచి నీటి సౌకర్యం, ఏటీఎంలు ఏర్పాటు చేయనున్నారు. కొండ పై భాగంలో క్యు కాంప్లెక్స్ , దర్శనం కోసం వేచి ఉండే గదులు ( జిం1) , బహుళ అంతస్తుల షాపింగ్ భవనం, యాత్రికుల సమాచార కేంద్రం, ఫుడ్ కోర్టులు, 500 మంది కూర్చునేందుకు వీలుగా యాంపీ థియేటర్, సోలార్ పవర్ ప్లాంట్ , కోల్డ్ స్టోరేజ్ గదులు, ఆధునిక వసతులతో వంటశాల, బ్యాగేజ్ స్క్రీనింగ్ యంత్రాలు, ఎలక్ట్రికల్ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేయనున్నారు. అదేవిధంగా స్వదేశ్ దర్శన్ 2. పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పనకు రూ.30 కోట్ల రూపాయల కేంద్ర నిధులతో పనులు చేయనున్నారు. ప్రధానంగా బొర్రా గుహల ప్రధాన ప్రవేశం, పార్కింగ్, టాయిలెట్ బ్లాక్ లు, వీధుల అభివృద్ధి చేయనున్నారు. గుహల వద్ద బయట యాత్రికులు వేచి ఉండే హాల్స్, గుహ మార్గం అభివృద్ధి, ఫుడ్ ప్లాజా లు ఏర్పాటు చేయనున్నారు. గుహల లోపల పూర్తి స్థాయిలో మార్పులు , లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం చైర్మన్ వరప్రసాద్ రెడ్డి, రాధా కత్యల్ జస్టిస్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, ఏఎస్సార్ జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఏపీ టూరిజం చీఫ్ ఇంజనీర్ సి ఎస్ ఎన్ మూర్తి , అసిస్టెంట్ డైరెక్టర్ శత్రుపా దత్త, సింహాచలం ఈవో శ్రీనివాస్ మూర్తి, టూరిజం ప్రాంతీయ సంచాలకులు రమణ, ట్రావెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ మోహన్, సైల్ డైరెక్టర్ కాశీ విశ్వనాథరాజు, ఆర్డీవో భీమిలి భాస్కర్ రెడ్డి, ధర్మ కర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆర్కే బీచ్ వద్ద మహా శివరాత్రి ఉత్సవాలు

**మొదటిపేజీ తరువాయి**

సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్. టి. సుబ్బరామిరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశాఖ సాగరతీరం లో 39 వ మహా కుంభాభిషేకం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిఎస్సార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు శ్రీ శారదాపీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మహా కుంభాభిషేకాన్ని ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వీరభద్రస్వామి పూజ జరుగుతుందన్నారు. మహాకుంభాభిషేకానికి విచ్చేసిన భక్తులచే స్వయంగా పవిత్ర జలాలు, పళ్ళరసాలతో టిఎస్సార్ అభిషేకం చేయిస్తారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్ళు పంపిణీ చేస్తారు.మధ్యాహ్నం స్వామివారి కల్యాణం, హెూమం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు భక్తులను ఉద్దేశించి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సాగరతీరంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిఎస్సార్ తెలిపారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

### జిల్లాకు నాలుగో విడతలో రూ.100.75 కోట్లు జమ

### జిల్లాలో 53,735మంది అక్క చెల్లెమ్మలకు బాసట

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు : మార్చి 07 :మేజర్ న్యూస్ : మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.చేయూత నాల్గవ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసిని కాడ గ్రామం నుండి ప్రారంభించారు. జిల్లాలో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యక్రమ0లో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, పలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్. చేయూత పథకం నాల్గవ విడత క్రింద 53,735 మంది లబ్దిదారుల ఖాతాలకు రూ.100.75 కోట్లను మహిళల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన ఆ పథకం మహిళలకే చెందేలా అమలుచేయడం జరిగిందని తెలిపారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతిదీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరుచేస్తున్న సంగతిని గుర్తుచేసారు. మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు అమలుచేయడం వలన సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా దినోత్సవం రోజున ఈ కార్యక్రమం నిర్వహిచడం శుభాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడు తుందన్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం ఆర్థికంగా అభివృద్ధి చెంది మన కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకంను తీసుకొని రావడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి.మురళి, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

## జయహో బీసీ.. జయహో టీడీపీ, జనసేన

**మొదటిపేజీ తరువాయి**

గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని నేడు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆ క్రమంలోనే కొనసాగిస్తూ ముందుకు పోతున్నారని అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ప్రచారాల కోసం తమ ఉనికిని కాపాడుటం కోసం రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే బీసీ వర్గాలను వాడుకుంటుందని వాస్తవ పరిస్థితుల్లో ఆయా వర్గాలకు వైకాపాల ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం పార్టీ జనసేన అధికారంలోకి రావడంతోనే బీసీలకు సముచిత స్థానము ప్రాధాన్యత సంతరించుకుంటాయని పార్వతిపురం నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. జయహో బీసీ జయ జయహో టిడిపి జనసేన అంటూ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేయగా పార్వతిపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో అందరి సమక్షంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బీసీ వర్గాల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని స్తుతించారు. గురువారం చోటు చేసుకున్న ఈ కార్యక్రమంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ జనసేన అధినేతలు రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టిన వెంటనే బీసీ వర్గాలకు పార్టీ తరఫున చేయాల్సిన నిర్ణయాలపై బీసీ డిక్లరేషన్ ప్రకటించి వారి పట్ల పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని మరోమారు చాటుకున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే 50 ఏళ్లు నిండిన ప్రతి బీసీకి ?4,000 చొప్పున పింఛన్ సదుపాయం కల్పిస్తామని, ఆయా సామాజిక వర్గాల రక్షణ నిమిత్తం ప్రత్యేక దక్షిణం చట్టం ఏర్పాటు చేస్తామని, బీసీ వర్గాలకు ఎస్సీ ఎస్టీలు మాదిరి ప్రత్యేక సబ్ ప్లాన్ నిధులు ఏడాదికి 30 వేల కోట్లు కేటాయిస్తూ కార్పొరేషన్ ద్వారా ఆయా వర్గాల అభివృద్ధికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు పోతామని, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించడంతోపాటు చట్టబద్ధంగా కులగనన చేపడతామని పది లక్షల రూపాయల చంద్రన్న బీమా సౌకర్యాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడం సామాన్య విషయం కాదని బీసీలు పట్ల టిడిపికి ఉన్న బంధం అటువంటిదని గుర్తు చేశారు. జగన్ పాలనలో విద్య వైద్య రంగాలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని టిడిపి జనసేన అధికారంలోకి వస్తే విదేశీ విద్య మరింత బలోపేతం చేయడంతో పాటు బిజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అవకాశం కల్పిస్తామని షరతులు లేని విదేశీ విద్య దీవెన కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా బీసీ వర్గాల కమ్యూనిటీ హాలు నిర్మాణాలు పూర్తి చేస్తామన్న హామీలు బీసీలను పార్టీ తమ భుజస్కందాలపై మోసే విధంగా తీర్చిదిద్దుతాయన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిందని బోనెల పునరుద్ఘాటించారు. టిడిపి జనసేన ఓటమి అధికారంలోకి రావడం తథ్యమని బీసీల స్థానం పదిలమణి జోస్యం చెప్పారు. జగన్ మాయ మాటలకు నమ్మి బీసీ వర్గాలు మరోమారు మోసపోవద్దని చేసిన పొరపాటుకు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు వెనక్కి నెట్టబడ్డాయని వైకాపా పాలనలో జగన్ సామాజిక వర్గానికి తప్ప ఇతరత్రా ఏ వర్గానికి న్యాయం జరగలేదని అన్ని వర్గాలు ఉద్యోగులు యువత మోసానికి గురయ్యారని దయచేసి మరో మారు ఈ పరిస్థితి రాకుండా మాయలోడు మాటలను నమ్మకుండా టిడిపి జనసేన లో నాయకత్వానికి మద్దతు తెలిపి చంద్రబాబును సీఎంగా చేసుకోవలసిన బాధ్యత అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## కోడ్ నియమాలపై అవగాహన తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి**

సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి కోడ్ అమలులోకి వస్తుందని, ఆ సమయంలో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే అంశాలపై పూర్తి స్పష్టత అవసరమన్నారు. అభ్యర్థులు ఏ క్రమంలోనూ కోడ్ ఉల్లంఘించకూడదని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలు, నిబంధనలపై సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్న వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలని, ఈవీఎంలు, మాక్‌పోల్, ప్రొసీజర్స్, పోలింగ్ రోజున ఏం చేయాలనే దానిపై ఏజెంట్లు పూర్తి స్పష్టతతో ఉండాలన్నారు. ఈవీఎంలో ఓటు వేసే విధానంపై గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్‌తో పాటు సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. ర్యాలీలు, సభలు, హోర్డింగ్‌లు, భోజనాలు, తదితర వాటికి ఎంత ఖర్చు చేస్తున్నారనేది రేట్ చార్ట్ ఫిక్స్ చేస్తారన్నారు.

సివిజిల్, ఐటీ అప్లికేషన్లపై అవగాహన :

ఎన్నికల్లో ఓటర్లను ఏ విధంగానూ ప్రలోభపెట్టరాదని సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించిన సందర్భంలో ఏడిఐవో కిరణ్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సువిధ, సి%--%విజిల్, ఐటీ అప్లికేషన్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యం, డబ్బు, వస్తువులు, తదితర వాటి పంపిణీ జరగకూడదని, ప్రచార సమయంలో గొడవలకు అవకాశం ఇవ్వకూడదని.. ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడరాదని మాస్టర్ ట్రైనర్, సిపివో పిఎస్ఎస్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చూడాలన్నారు.

ఎలక్ట్రానిక్ ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి :

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నోడల్ అధికారి కే.చెన్నకేశవరావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఎలక్ట్రానిక్ రూపంలో ఉండే ప్రకటనలకు ముందస్తు ధ్రువీకరణ తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలపై ప్రచురణకర్తల పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలు, ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియాలలో వచ్చే పెయిడ్ న్యూస్ ను పరిశీలించి వ్యయాన్ని లెక్కించి సంబంధిత అభ్యర్థుల ఖర్చుకు జమచేయనున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు పత్రికలు, టీవీలలో ఇచ్చే ప్రకటనల విషయంలో చేయాల్సిన, చేయకూడని అంశాలపై వివరించారు. అనంతరం పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో మెప్మా పీడీ, ట్రైనర్ కిరణ్ కుమార్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తారక్ ప్రసాద్, సి సెక్షన్ సూపరింటెండెంట్ ఎన్.కూర్మనాథ్, ఎన్నికల సెల్ అధికారులు, వైఎస్ఆర్సిపి, టిడిపి, బీజేపీ, కాంగ్రెస్, బిఎస్పి పార్టీలకు చెందిన వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 24 అసెంబ్లీ...5 ఎంపీ సీట్లు కావాలి

విశాఖపట్నం, మార్చి 7, మేజర్‌న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో వెలమలకు 5 పార్లమెంటు స్థానాలు, 24 అసెంబ్లీ స్థానాల కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ రెడ్డి దామోదర రావు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ ఆధ్వర్యంలో వి.ఎం.ఆర్.డి.ఏ ఏరేన హాల్ లో ఉత్తరాంధ్ర జిల్లాలను వెలమ నాయకులతో చర్చ వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రెడ్డి దామోదర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెలమ కులస్తుల 35 లక్షల జనాభా ఉన్నారన్నారు. ఇప్పటికే తాము వై సి పి, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ ,అధ్యక్షుల ను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో జనాబా దామాషా ప్రకారంగా సీట్లు కేటాయించాలని వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వెలమలకు ఐదు పార్లమెంటు స్థానాలు అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 8 అసెంబ్లీ స్థానాలు అనగా ఉత్తర ,దక్షిణ, గాజువాక, భీమునిపట్నం పెందుర్తి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గలు, విజయనగరం జిల్లాలో ఎస్ కోట, గజపతినగరం, బొబ్బి లి నియోజవర్గములు ,శ్రీకాకుళం జిల్లాలో , శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నే ఎట నియోజవర్గాలను వెలమ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఈస్ట్ , వెస్ట్ ,గోదావరి,కృష్ణ,నెల్లూరు జిల్లాలో తుని, పత్తిపాడు, రాజమండ్రి,అనపర్తి, ఏలూరు , ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, నూజివీడు, గన్నవరం, వెంకటగిరి నియోజకవర్గాలు వెలమలకు కేటాయించాలని కోరుతున్నాము.. విజయనగరం జిల్లాను విభజించాక ఏర్పడిన పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, సాలూరు, కురుపాం , పాలకొండ రిజర్వ్ అయ్యాయని ఈ నాలుగు నియోజకవర్గాల్లో 60 శాతం వెలమ జనాభా ఉందని, అందువల్ల ఆయా నియోజకవర్గాలలో జరిగిన నష్టానికి ఎమ్మెల్సీ, రాజ్యసభ, జిల్లా పరిషత్ చైర్మన్, డి సి సి బి వంటి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని రాజకీయ పార్టీల అధినాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెలమ సామాజ వర్గాన్నికి ప్రాధాన్యత ఇవ్వని ఎడల రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చుక్కా చినబాబు, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, చలుమూరు అప్పల సత్యనారాయణ,రొంగలి జగనాదం, ముర్రి ముత్యాల నాయుడు, ఈర్ల శ్రీరామమూర్తి, వెలమ పెద్దలు రాష్ట్ర బార్ కౌన్సిల్ సీనియర్ నెంబర్ాసిరిపురపు కృష్ణమోహన్, పైలా ముత్యాలు నాయుడు, బండారు రామకృష్ణ,రాజాన వెంకటరావు, సబ్బవరపు సూర్యనారాయణ,పాశిల సూర్యనారాయణ, డాక్టర్ బొకం దేముడు, పైల కృష్ణారావు,గొర్లు వెంకు నాయుడు,పైలా మారడయ్య, జాగారపు రాము నాయుడు, వెన్నెల సూర్యనారాయణ,, సిరికి పోతురాజు, జాగరపు బుచ్చు రాజు, రంభ నారాయణమూర్తి, విజయ్ కుమార్, తదితర వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 11న విశాఖకు తెలంగాణ సీఎం రేవంత్

**మొదటిపేజీ తరువాయి**

బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఇదేసభలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల, ఇతర పార్టీ సీనియర్ నేతలు పాల్గొంటారు. అయితే ఈ సభలో రేవంత్ ఇచ్చే ప్రసంగంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. గత పదేళ్ల కాలంలో ఆయన విశాఖ వైపు రాలేదు. ఇప్పుడు సీఎం హోదాలో మొదటి సారిగా విశాఖకు వస్తున్నారు. పైగా కాంగ్రెస్ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తుండడంతో ఆయన రాకపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సీఎం హోదాలో ఏం ప్రసంగించనున్నారనే కోణంలో రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీపై షర్మిలా రెడ్డి ఒంటి కాలిపై లేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతూ తన దైన శైలిలో మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆమెకు తోడైతే అధికార పార్టీపై ఎలాంటి బాణాలు వదులుతారోనని రాజకీయ విశ్లేషకులు గమనిస్తున్నారు.

## సూపర్ సిక్స్ పై ఇంటింటిప్రచారం

గరుగుబిల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దింటి పూర్ణచంద్రరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా గురు వార%శీ% రాత్రి క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పద కాలు గురించి వివరించారు. అనంతరం టిడిపి నాయకులు పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ ఉపాధి అవకా శాలు లేదా నెలకు మూడువేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజే యడం, అదే విధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేలరూపా యలు చెల్లించడం జరుగుతుం దన్నారు.

# సూర్య పార్వతీపురం

## వైఎస్సార్ చేయూత సద్వినియోగం చేసుకోవాలి

**4వ విడత లో 72854 మందికి 136.6 కోట్లు విడుదల**

**ఇన్‌చార్జ్ జేసి విష్ణు చరణ్**



పార్వతీపురం మార్చి 7 మేజర్ న్యూస్.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి స్వయం సమృద్ధి కి అనేక సంక్షేమ పథకాలను నవరత్నాల పేరిట అమల్లోకి తీసుకువచ్చిందని అంతా సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోగతి స్వయం సమృద్ధి సాధించాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీ విష్ణు చరణ్ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లా కసింకోట మండలం పిసిని కాడ గ్రామంలో నాలుగవ విడత వైయస్సార్ చేయూతనిధులను వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. పార్వతిపురం మన్యం జిల్లా నాకు చెందిన 72854 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 136.6 కోట్ల రూపాయలను నమూనా చెక్కును జేసీ శ్రీ విష్ణు చరణ్ లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని వారి ఆర్థిక సమృద్ధికి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిందని మహిళలంతా సద్వినియోగపర్చుకొని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి లబ్ధిదారుని ఖాతాలో 18750 రూపాయలు జమ అవుతాయని మొత్తంగా నాలుగు విడతల్లో 75000 లబ్ధి పొందారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వై సత్యం నాయుడు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చిన వైయస్సార్ చేయూత పథకం ద్వారా తమ పరిధిలో చిన్నపాటి వ్యాపారాలను చేసుకుంటూ స్వయం సమృద్ధి సాధించామని సీఎం నిర్ణయం పట్ల హర్షత్ రేఖాలను వ్యక్తం చేయడం కనిపించింది.

## జిల్లా జెసిగా శోభిక బాధ్యతలు స్వీకరణ..



పార్వతీపురం మార్చి 7 మేజర్ న్యూస్.. పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్గా ఎస్ శోభిక పదవీ బాధ్యతలను గురువారం చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇన్చార్జి డిఆర్ఓ జి కేశవ నాయుడు, ఆర్డిఓకే హేమలత, జెసి కార్యాలయ అధికారి వెంకటరమణ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలో జరుగుతున్న కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు మరింత పక్కాగా నిర్వహణ జరిగేలా కృషి చేస్తానని పాలనాపరంగా ఉన్నతాధికారుల ఆదేశాలను పరిగణలోకి తీసుకుంటూ సిబ్బంది సహాయ సహకారాలతో విధి నిర్వహణలో చిత్తశుద్ధి పాటిస్తూ ముందుకు పోతానని అన్నారు.

## ఆర్టీసీలో జాతీయ మహిళా దినోత్సవం



పార్వతీపురం మార్చి 7 మేజర్ న్యూస్.. జిల్లా ప్రజా రవాణా శాఖలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆర్టీసీ అధికారులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జట్టు ఆశ్రమ నిర్వాహకురాలు పద్మజ, పట్టణ టౌన్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ కుమారులు హాజరు కాగా జిల్లా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తో పాటు డిపో ప్రబందుకురాలు ఇ ఎస్ కె దుర్గ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై సంతోష్ కుమారిమాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం కాకుండా ప్రతిభను కనబరుస్తూ పురుషులకు దీటుగా బాధ్యతలను నిర్వర్తిస్తూ గర్వంగా సమాజంలో నిలుస్తున్నారని అభినందించారు. నేటి ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో మహిళలు లేని పాత్ర లేదని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒకానొకప్పుడు వంటింటికి పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో విహరిస్తుంటే మహిళగా గర్వపడుతున్నామని ప్రపంచంలో మహిళల ఖ్యాతి నాలుగు దిశల వ్యాప్తి చెందడానికి అందరికీ అభినందించాల్సిన సమయం ఇది అని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో పురుషులకంటే మెరుగ్గా అంకితభావంతో మహిళలే కర్తవ్య నిర్వహణ చేస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రంగం ఏదైనా తమకు తామే సాటి అని నిరూపించుకొని ప్రత్యేక స్థానాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాభివందనాలు తెలియజేశారు. కార్యక్రమంలో పద్మజ మాట్లాడుతూ చిత్తశుద్ధి అంకితభావం ఉంటే అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణించగలుగుతారన్నారు. డిపో ప్రపంచకురాలు దుర్గ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని మూడు డిపోలలో ఉత్తమ సేవలందించిన మహిళలకు నగదు పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. డిపోకు ఇద్దరు చొప్పున ఆరుగురికి 500 రూపాయలను సభికుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా జిల్లా అధికారి టివిఎస్ సుధాకర్ ఆర్టీసీ సభ్యులు వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ గస్తీ ముమ్మరం చేయాలి

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



పార్వతిపురం రూరల్ మార్చి 7 (మేజర్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శాఖ పరంగా గస్తీ ముమ్మరం చేయాలని ప్రధానంగా మాదక ద్రవ్యాలతో పాటు డబ్బు, నాటు సారా ,గంజాయి వంటివి అక్రమ రవాణా కాకుండా పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని అడార్ గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికు పలు సూచనలు ఇచ్చి క్షుణ్ణంగా పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. విధి నిర్వహణలో అలసత్వం వద్దని, అప్రమత్తంగా ఉండే అక్రమ రవాణాలో అడ్డుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అనుమతి పత్రాలు లేకుండా నగదు రవాణా చేయడం ఈ పరిస్థితుల్లో నేరమని దీనిపై ప్రభుత్వం ఇచ్చిన యాఫ్ లో భద్రపరచాలన్నారు.

## ఎన్నికలవేళ మీడియా పాత్ర కీలకం.

**ఇసి నిబంధనలకు లోబడి ముందుకు పోవాలి**

**ఆర్డిఓ కే .హేమలత**

పార్వతీపురం మార్చి 7 మేజర్ న్యూస్.. రానున్న సార్వత్రిక ఎన్నికల వేళ మీడియా పాత్ర కీలకమని పార్టీలకు వ్యక్తిగత అవసరాలకు అతీతంగా ఎన్నికల నిబంధన వలి మేరకు ముందుకు పోయి నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా తమ వంతు పాత్ర పోషించాలని పార్వతీపురం ఆర్డీవో కే హేమలత సూచించారు. గురువారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో పార్వతిపురం నియోజకవర్గ పరిధిలోని మండలాలు మున్సిపల్ వివిధ దినపత్రికలు మీడియా ప్రతినిధులతో ఎన్నికల అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్ నిబంధన వారిపై వర్క్ షాప్ నిర్వహించారు. డిజిటల్ వర్క్ షాప్ లో పెయిడ్ ఆర్టికల్స్, సోషల్ మీడియా పాత్ర ఇతరత్రా అన్ని అంశాలపై విపులంగా అవసరమైన పరిస్థితుల్లో ముందస్తు అనుమతులు తీసుకుంటూ అటు పార్టీ అభ్యర్థులకు ఇటు వృత్తిరీత్యా పత్రిక యాజమాన్యాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మీడియా ప్రతినిధులు పారదర్శకంగా ముందుకు పోవాలని సూచించారు. ఎన్నికల నిబంధన వలి అమలులకు వచ్చిన తర్వాత ప్రచురించాల్సిన కార్యక్రమాల అంశాలతో పాటు అడ్వర్టైజ్మెంట్లు విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా వర్గ వైశ్యామ్యాలకు రాగద్వేషాలకు కులమత విద్వేషాలకు తావు లేకుండా పూర్తి అవగాహనతో విధులను నిర్వర్తించి నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహణకు తమ వంతు భాగస్వామ్యాన్ని ప్రదర్శించాలని తెలిపారు.

## శివరాత్రి పర్వదినానికి సర్వం సిద్ధం



పార్వతీపురం రూరల్ మార్చి 7 (మేజర్ న్యూస్): శివరాత్రి పర్వదినానకి పురస్కరించుకొని స్వయంభు వెలసినటువంటి మండలంలోని అడ్డాపుల కాశీ విశ్వేశ్వరాలయం, పెట్టవలస భీమశంకరాలయం, తో పాటు త్రివేణి సంఘమమైన గుంప సోమేశ్వర ఆలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దాతల సహకారంతో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గుంప పెళ్ళేందుకు ఆర్టీసీ అధికారులు కూడా ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు డి ఎం తెలిపారు. ఇప్పటికే ఆలయాల్లో ప్రత్యేక క్యూ లైన్ తో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించి నూతన శోభ తీసుకొచ్చారు.

## బలగ రాధకు ఉత్తమ సేవా అవార్డు



సాలూరు, మార్చి 7, మేజర్ న్యూస్:సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రామా కాలనీ 23వ వార్డు మూడవ అంగన్వాడి కేంద్రం అంగన్వాడి కార్యకర్త బలగ రాధ ఉత్తమ సేవలు అందించేందుకు గాను ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎన్ రాణి ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ సేవా అవార్డులు అందించడం జరిగింది. ఈ ఉత్తమ సేవా అవార్డులు భాగంగా భాగంగా అంగన్వాడి కార్యకర్త మరియు సమాజ సేవకురాలు బలగ రాధ పార్వతిపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎన్ రాణి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో పాటు మెరుగైన విద్యను అందించడంతోపాటు విధులు సక్రమంగా నిర్వర్తించినందుకు ఈ ఉత్తమ సేవా అవార్డు పొందినందుకు సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ బి సత్యవతి మరియు కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు అభినందనలు ఆమెకు తెలియజేశారు.

# సంగాంలో నేటి నుంచి మహా శివరాత్రి జాతర ప్రారంభం.

వంగర మార్చి 7 మేజర్ న్యూస్ నేటి శుక్రవారం నుండి పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగాం సంగమేశ్వర ఆలయం వద్దను మహాశివ రాత్రి జాతర ప్రారంభం కానుంది. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రాష్ట్రంలో పేరెన్నికగన్న దేవాలయాల్లోఒకటైన మండలంలో సంగాం సంగమేశ్వర ఆలయం వద్దను మహా శివరాత్రి జాతర ప్రారంభం కానుంది.గతంలో నవరాత్రులు ఇక్కడ ఎంతోవైభవంగా జాతర జరుగుతుండేది.ప్రస్తుతం ఈ నేటి నుంచి ఈనెల 14 వరకూ జాతర అతివైభవంగా జరుగుతుందని ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సుజాత తెలిపారు.జాతర కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు.హిందూమతంలో ఎంతో ప్రాముఖ్యత చెందిన మహాశివరాత్రి పండుగ రోజున శివునికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈసంగమేశ్వర స్వామి ఆలయం నకు ఒక ప్రత్యేకత ఉంది.ద్వాపర యుగంలో బలరామ కృష్ణులుహిందూ దేశంను అత్యంత వైభవంగాశాంతి సుభిక్షంతో పరిపాలించుచున్నకాలమున పెద్దవాడైన బలరామ స్వామి బ్రహ్మ హత్య మహాపాతకమును చేసినందున నిండుసభలో మహామునులను,ఋషులకుబలరాముని చేసినటువంటి మహా పాతకం చేసినందున నిండు సభలో మహాపాతకం పోయే మార్గమునుచెప్పమని ఋషులను,మహామునులను కోరారు.దీనికి బలరాముని తమ్ముడైన శ్రీకృష్ణ పరమాత్మకుమహాశివరాత్రి ప్రస్తావ్యమును శివరాత్రి పుణ్యం గురుంచి చెబుతూ శివారాదన చేయు నిమిత్తం పంచలింగాలను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు చేస్తూ ముక్తి పొందవల సిందిగావారు ఉపదేశించారనీ పురాణాలు చెబుతున్నాయి.ఈమేరకు ఒక శుభ ముహూర్తాన,మహాశివరాత్రి దినమునమునులు,దేవతలు గరుడ,గంధర్వ,కిన్నెర, కింపురు షాదుల సమక్షంలో హలంతో ఒకే రాత్రి ఐదు శివలింగాలను ఏర్పాటు చేసి బ్రహ్మహత్య మహాపాతకం ను తొలగించు కోవచ్చునని పురాణాలుచెబుతున్నాయి.దీంతో బలరాముడు మహాశివరాత్రి రోజున మునులు,దేవతలు గరుడ,గంధర్వ,కిన్నెర,కింపురుష సమక్షంలో ఒరిస్సాలోనిపాయకపాడు పర్వత ప్రాంతాల నుండి హాలంతో గీత గీసుకొంటూ పాయకపాడు గుంప, సంగాం,శ్రీకాకుళం,కల్లేపల్లి మీదుగా సాగర గర్భం వరకూ వెళ్లారని పురాణగాథలు చెబుతున్నాయి.నాగలితో ఏర్పాటు చేసిన, ఏర్పడిన నది వల్లనాగావళి నదిగా పేరుగాంచిందని ప్రతీత.ఆయా ప్రాంతాల్లో ఏకకాలంలో "ఐదు" శివలింగాలను బలరాముడు ప్రతిష్టించి,భక్తి శ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు చేసిబ్రహ్మ హత్య మహాపాతకం ను తొలగించుకొన్నారని పురాణాలు ద్వారా తెలిసింది.నాటి నుండి ఏడాదిమహాశివరాత్రి రోజున సర్వదేవతలు,గరుడ,గంధర్వ,కిన్నెర, కింపుర్యాదులతోఅర్చనాదికార్యక్రమంలు నిర్వహిస్తున్నారు. ఇందులో





నాగావళి,సువర్ణ ముఖీ, వేఘావతినదులు సంగాం సంగమేశ్వర ఆలయం వద్దను కలిసేత్రివేణి సంగమం తోసంగమేశ్వర దేవాలఎంతో విశిష్ట మైనదిగా ప్రత్యేకంగా ఎంతో విశిష్టమైందిగా చెప్పాలి.ఉత్తర భారత దేశంలో పున్యనదులె నగంగా,యమునా,సరస్వతి మహానదులు కలయకతో త్రివేణిసంగంగా పేరుగాంచిన అలహా బాద్ తరువాత ఈ సంగాం వద్దను నాగావళి,సువర్ణ ముఖీ,వేఘావతి నదుల కలయిక వల్ల త్రివేణి సంగమంగా అతివిశిష్ట మైందిగా పేరు ప్రఖ్యాతులున్న ఈదేవాలయం విశిష్టమైందిగా పేరుంది.ఇలాంటి పుణ్య నదులు వద్ద ను మహాశివరాత్రి పుణ్య దిన సందర్భంగా వేలాదిమంది భక్తులు జాతర సమయంలోచేరుకొని త్రివేణి సంగమం పుణ్య నదుల్లో స్నానాలాచసంగమేశ్వ రుని దర్శించుకొనిచేసిన పాపములు పూర్తిగా సమాహార ముక్తి పొందుదుర ని నమ్ముతారు.ఈ జాతర కు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారు. భక్తుల సౌకర్యార్థం ఇక్కడ జాతర సందర్భంగా పలు వినోద కార్యక్రమాలు ను ఆలయ కమిటీ,సంబంధిత అధికారులు ఏర్పాటు చే

### 20 కుటుంబాలకి పైగా వైసీపీ వీడి టీడీపీలో పార్టీలో చేరిక:



బొబ్బిలి మార్చి 07(మేజర్ న్యూస్):పాములవలస గ్రామానికి సంబంధించి ఉప సర్పంచ్ శ్రీమతి పుట్టపు లక్ష్మి వారి ప్రతినిధి పుట్టపు సత్యనారాయణ గురువారం బొబ్బిలి కోటలోకి వచ్చి వైసీపీని వీడి బేబీ నాయనా ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారితో పాటుగా వారి ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు పైగా గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ తెంటు లక్షుంనాయుడు మరియు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది.వీరందరితో పాటుగా తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడు నర్సుపల్లి వెంకటనాయుడు,తెర్లాం మండలం మాజీ జడ్పిటిసి ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అమరాపు సురేష్, తెలుగుదేశం పార్టీ ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.పార్టీలో చేరిన వారిలో బత్తుల సురేష్,పుట్టపు. వెంకటరమణ, కాళ్ల.సూర్యనారాయణ, కాళ్ల తౌడు,కాళ్ల సింహాద్రి,పుట్టపు సన్యాసిరావు,పుట్టపు నర్సింగరావు, (చిన్న)పుట్టపు నరసింహారావు,పుట్టపు రాంబాబు తదితరులు ఉన్నారు.

## పశుగర్భకోశ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: మార్చి 07(మేజర్ న్యూస్):బొబ్బిలి మండలం పెంట గ్రామంలో గల పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన పశుగర్భకోశ వ్యాధుల వైద్య శిబిరాన్ని గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన లేగ దూడలు ప్రదర్శనను ప్రారంభించి తిలకించారు.మేలు జాతి ఆడ దూడలు ఉత్పత్తి పెంచడం ద్వారా రైతన్నలకు పాల ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, ఎంపీటీసీ కర్రి చిన్నం నాయుడు,బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు,పశువైద్యాధికారులు, వైసీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పలు ఊరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పి.హెచ్.సి ఆరోగ్య సిబ్బంది



పూసపాటిరేగ : అమోనియా పొల్యూషన్ అనర్థాలపై పూసపాటిరేగ వైద్యాధికారి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గురువారం నిర్వహించారు.అమోనియా పొల్యూషన్ వలన కలిగే అనర్థాలు ఒకవేళ అవి వస్తే తీసుకోవలసిన జాగ్రత్త లపై పలువురికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మోనియో పొల్యూషన్ వలన తీవ్ర అస్వస్థతకు గురికావడం వారిని వెంటనే స్థానిక పీహెచ్సీలో చేర్పించి సకాలంలో వైద్యశాల అందించడంతోపాటు ఇంకా ప్రమాద స్థితిలో ఉన్న వారిని రిఫరల్ గా పై స్థాయి వైద్యాధికారులకు చేర్చడం వంటిది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది.

సూర్య 17 విజయనగరం

### ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

## మహిళా దినోత్సవం




బాడంగి. ఫిబ్రవరి 7. (మేజర్ న్యూస్):బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మహిళా దినోత్సవం ప్రధానోపా ధ్యా యులు దత్తి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 10వతరగతి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి మీరు అనుకున్న లక్ష్యం కోసం బాటలు వేసుకోవటానికి ఇదే సరైన సమయమని మనం ఎంత ఎదిగినా ఉన్న ఊరిని పాఠశాలను మరువకూడదని పాఠశాలలో అందరూ పదికిపది గ్రేడ్ పాయింట్లు సాధించి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశిస్తున్నానని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మంచి శ్రద్ధ తీసుకొనివారికి నచ్చిన రంగంలో రానించటానికి బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేశారు ప్రీ ఫైనల్ పరీక్షలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

### ఉపాధిపనులు పరిశీలనకై వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ నాయుడు



రామబా ద్రపురం సూర్య న్యూస్ కేంద్ర మోడీ ప్రభుత్వం 2023సం" బడ్జెట్ లోపథకానికి తగిన కేటాయింపులు చెయ్యలేదు. సంఘం 3లక్షల కోట్ల రూపాయలు డిమాండ్ చెయ్యగా 80 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే పేదలు సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని క్రమేణా నీరు కార్చేందుకు కుట్ర చేస్తున్నారు. అందుకనే ఆధార్ కార్డు ఖచ్చితంగా అనుసంధానం చెయ్యాలని నిర్ణయం చేసి లక్షలాది కుటుంబాలను ఉపాధి హామీకి దూరంచేసింది.సాఫ్ట్ వేర్ మార్చి రెండు పూటలా పని పెట్టి, ఎండలో మగ్గించి పని తనంతట తానుగా కూలీలు మానేటట్లు చేస్తోంది. అలాగే వేసవి అలవెన్స్ లు ఇతర సదుపాయాలకి కేటాయించవలసిన డబ్బుని రద్దు చేసింది.200రోజులు పని కల్పించాలని,600/-వేతనం ఇవ్వాలని వేతనదారులు చేస్తున్న డిమాండ్ ను తుంగలో తొక్కుతున్నది.కార్పొరేట్ లకు పన్ను రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి వారికి లబ్ధి చేకూరుస్తున్నది.ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా అప్పజెబుతున్నది.కానీ కూలీలకు ఆసరాగా ఉన్న ఉపాధి పథకం ఎత్తివేయడం అంటే పేదలని బుగ్గిపాలు చెయ్యడమే. తక్షణమే బడ్జెట్ పెంచాలని, పనిని ఒక్క పూటే పెట్టాలని,కూలీకి 600/-గిట్టుబాటు చెయ్యాలని ఆయన డిమాండ్ చేసారు.పేదలకోసం సాగిస్తున్న ఈచట్టాన్ని రక్షించుకోవలసిన బాధ్యత వ్యవసాయ కార్మికులతోపాటు శ్రామిక ప్రజానీకం, ప్రజాశ్రామికవాదులు,అభ్యుదయకాముకులకు ఉన్నదని ఆయన తెలిపారు. ఈచట్టం భిక్ష కాదు హక్కు. రాజ్యాంగ హక్కు ప్రకారం ప్రభుత్వానికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఉంది. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవ్వా ధర్మారావు పాల్గొన్నారు. పర్యటన చేసిన గ్రామాలు రామభద్రపురం ,కొండకెంగువ కూలీలతో సమస్యలు తెలుసుకుని కూలీలకు విధానాలు వివరించారు. ఈపర్యటనలో మద్దతుగా సీ ఐ.టీ.య రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను పాల్గొన్నారు. భవిష్యత్తులో ఈచట్టరక్షణకు ఉద్యమించాల్సిన బాధ్యత ప్రజలదేనని కోరారు..

# నేడు కొత్తకోటలో మహా జాగరణ



రావికమతం మార్చి 7 మేజర్ న్యూస్ : మండలంలో కొత్తకోటలో శివరాత్రి సందర్భంగా శుక్రవారం మహా జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పీవీఎస్ఎన్ రాజు తెలిపారు. 13 అడుగుల మహాశివుని విగ్రహం ఏర్పాటు చేయడం పూర్తయింది అన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం కూచిపూడి భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో జాగరణ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో రావాలని కోరారు .

## జగన్ అన్నను కలిసిన నారపిన్ని ప్రసాద్



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం పిసినికాడ సభా ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అమర్ అన్నా నాయకత్వంలో భరత్ అన్న గెలుపుకోసం కష్టపడి పనిచేస్తామని, మళ్ళీ వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా అక్కిరెడ్డిపాలెం గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు నారపిన్ని ప్రసాద్ అన్నారు.

## ప్రపంచ దేశాల్లోల ఇంత సంక్షేమం ఎక్కడా చూడలేదు

**ఏపీ ని చూసి మిగిలిన రాష్ట్రాలు నేర్చుకుంటున్నాయి.**

**- నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్.**



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: నేను వ్యాపార వ్యవహారాల దృష్ట్యా ప్రపంచ దేశాలు తిరిగానని, ఎక్కడా కూడా ఇంత సంక్షేమం, అభివృద్ధి కనిపించలేదని, ప్రజల పట్ల ఇంత విశ్వసనీయత ఉన్న జగన్ అన్నా మనకు నాయకుడిగా ఉండడం మన అదృష్టమని అన్నారు. పిసినికాడ గ్రామంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాల్గవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మంచి చేయాలని, అందరికీ సంక్షేమ పథకాలు అందాలననే జగనన్న పరిపాలనను చూసి ప్రతిపక్షాలు సైతం ఆశ్చర్యం చెందుతున్నారని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలోని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో అభివృద్ధి గడచిన ఐదేళ్లలో బాగా వృద్ధి చెందిందని, భవిష్యత్లో జగనన్న తోనే మరింత అభివృద్ధి సాధ్యం అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ లోని నవరత్నాలు పథకాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు.

# జగన్ను ఎదుర్కోవాలి అంటే ఎదురుగా మళ్ళీ జగనే ఉండాలి

**- పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఎన్ని పార్టీలుకలిసి పోటీకి వచ్చినా జగన్ను ఎదుర్కొనాలంటే ఎదురుగా మళ్ళీ జగనే రావాలి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు నాల్గవ విడత ఇవ్వడానికి మన అనకాపల్లికి సీఎం విచ్చేశారన్నారు. ఇదే కాదు రాష్ట్రంలో పేదవాడికి పెద్ద ఎత్తున సంక్షేమం అందించిన నాయకుడు వైఎస్ జగన్ మాత్రమే అని, ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే ఒక నాయకుడు పేద అక్కచెల్లెమ్మలకు రూ. 2,77,000 కోట్లకు పైగా సంక్షేమాన్ని అందించడం జరిగిందని ప్రపంచంలో ఎవరూ ఉండి ఉండరని ఇంత సంక్షేమం ఇచ్చిన నాయకుడు అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలకు సవాల్ చేస్తున్నా, ఏ ఒక్కరైనా వచ్చి పలానా పార్టీకి, పలానా కులం వారికి, పలానా ప్రాంతం వారికి మాత్రమే ఇచ్చారని చెప్పగలరా, ప్రతిపక్షాలు సమాధానం చెప్పగలవా, లేదా ఇందులో అవినీతి జరిగిందని చెప్పగలరా అని ప్రశ్నించారు. సీఎం ఎన్నికల ప్రచార సభకు వచ్చిన సమయంలో ప్రజలకు ఒక మాట ఇచ్చారు, అనకాపల్లిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేసి జిల్లా హెడ్క్వార్టర్ చేస్తాన్నారు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు అని అన్నారు. దేశమంతా మన రాష్ట్రం వైపు చూస్తుంది, ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే సంక్షేమం కోసం రూ. 1,500 కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు వైఎస్ జగన్ అని, మరో నెలలో ఎన్నికలు జరగబోతున్నాయి, జగన్ ని ఎదుర్కోవడానికి అందరూ కలిసికట్టుగా వస్తున్నారు, దీనికి మీ జగనన్న ఏమైనా భయపడుతున్నారా అని పలువురు నన్ను అడిగారు అని అన్నారు. ఈ సందర్భంగా అడిగిన వారందరికి సమాధానం చెబుతున్నా అని జగన్ డీఎన్ఏలో గానీ, కుటుంబ వారసత్వంలోకానీ భయానికి అర్థమే తెలీదు, జగన్ని ఎదుర్కోవాలంటే ఎదురుగా జగనే ఉండాలి అని అన్నారు. జగన్ ను మళ్ళీ సీఎం చేయడం చారిత్రాత్మక అవసరం అని అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా నా సోదరుడు భరత్ను నియమించిన తర్వాత నువ్వెక్కడనుంచి పోటీ చేయబోతున్నావని చాలామంది అడిగారు, నేను ఇదే వేదిక నుంచి చెప్తున్నా, జగన్ అన్నా నేను మీకు మాట ఇస్తున్నా, నాకు సీఎం ఉమ్మడి విశాఖ జిల్లాకు డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్గా నియమించారు, నేను రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ గెలుపు కోసం సీఎం కోసం పనిచేస్తా, సీఎం మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి అని అన్నారు. అందరి తలరాతలు భగవంతుడు రాస్తాడు, అమర్నాథ్ తలరాత జగన్ రాస్తారు అని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని, స్థానిక సమస్యలు కొన్ని పరిష్కరించాలని సీఎం ని కోరుతున్నామని ఆయన అన్నారు

## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన

**జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.**



– అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: వైయస్సార్ చేయూత నాలుగో విడత నిధులు విడుదల సందర్భంగా అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా కశింకోట, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న హెలిప్యాడ్ ఏరియా వద్ద విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తదుపరి సభ ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్ ఏరియా వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ ప్రాంతాలను, సీఎం కాన్వాయ్ కి సంబంధించి మార్గమును, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ ఉన్న బారికేడ్లను, సభ ప్రాంగణం గ్యాలరీ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని ప్రజలకు కానీ ట్రాఫిక్ కానీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్త్ విజయవంతంగా నిర్వహించడమైనదని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు

# ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేసిన ఎంపి సత్యవతి.



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమం అనంతరం ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి అనకాపల్లి ఎంపి సత్యవతి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ యశ్వంత్ పాల్గొన్నారు.

# మండలంలో పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

విజయనగరం రూరల్ మార్చి 7(మేజర్ న్యూస్):రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఆదేశాలతో మార్చి 7న విజయనగరం మండలంలోని జాన్నవలస, జమ్ము, నారాయణపురం, ధర్మపురి గ్రామాల్లో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, విజయనగరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.శ్రీనివాసరావు, రూరల్ ఎస్ఐ ఆర్.వాసుదేవ్ గారి ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలు (సి.ఏ.పి.ఎఫ్) సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



# పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన గొప్ప మనసున్న నాయకుడు జగనన్న

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే అవంతి



భీమునిపట్నం, మార్చి 07, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించి అందిస్తున్న జగనన్న కోలనీ రిజిస్ట్రేషన్ ఇళ్ళు పట్టాలు పంపిణీ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి జోన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా మహిళలకు అబివాదం చేసుకుంటూ వెళ్ళి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ చేయాల్సినవి అదికారులకు ఆదేశించారు. పట్టణ పల్లె ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి కళ్ళళ్ళో ఆనందం నింపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం అవంతి చేతులు మీదుగా 1,2,3,4 వార్డు లకు సంబంధించి 4,200 మంది లబ్దిదారులు కు జగనన్న కోలనీ రిజిస్ట్రేషన్ ఇళ్ళు పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి కనీసం కావాల్సింది కూడు గూడు విద్య వైద్యం అని,కూడు అనేది సంక్షేమం ద్వారా - ఉచిత వైద్యం అనేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా - ఉచిత విద్య అనేది నాడు నేడు ద్వారా చేసి పేదవాడు నివారించడానికి గూడు అనే సొంతింటి కళ జగనన్న కోలనీ నిర్మాణాలు ద్వారా అన్ని రకాల మౌళిక సదుపాయాలు తో నిర్మాణం చేపట్టి ప్రతీ పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిన వైసిపి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని, అంత మాత్రమే కాక గత ప్రభుత్వాలు టిడ్కో గృహాలు నిర్మాణం విషయంలో ఏవైతే మాట ఇచ్చి మాట తప్పి పూర్తి చేయకుండా వదిలేస్తే వైసిపి ప్రభుత్వం 2లక్షల 62 వేల ఇళ్లు కు గానూ రాష్ట్రం మొత్తం మీద 1,43,600 ఇళ్ళులో ఒక్కో యూనిట్ కు 2.60 లక్షలు రూ దర నిర్ణయించి,బ్యాంక్ రుణాలు మంజూరు చేసాక ప్రతీ నెలా 3వేలు చొప్పున 20 వేలు రూ చెల్లించాలని ప్రజలకు ఆదేశాలు జారీ చేస్తే వైసిపి ప్రభుత్వం పాలనలో జగనన్న 300 చ.అ ఇళ్ళును కేవలం 1రూ కే రిజిస్ట్రేషన్ చేసి సంపూర్ణ హక్కు ను కల్పిస్తూ వైసిపి అందివ్వడం చేసింది అని,పట్టణాలు లో కూలిపని చేసుకుంటూ చాలీ చాలని జీవనభృతి తో జీవనం సాగించడంతో పాటు గూడు లేక అద్దె ఇంట్లో జీవిస్తూ అద్దె కట్టలేని పట్టణ పేదవారికి సొంతింటి కళ నెరవేర్చిన వారి కళ్ళళ్ళో ఆనందం వెల్లివిరిసేలా చేసిన మంచి మనసున్న నాయకుడు జగనన్న అని,గత ప్రభుత్వాలు ఏదో తూతూమంత్రంగా ఇళ్ళు నిర్మాణాలు చేపడితే జగనన్న మాత్రం అన్ని మౌళిక సదుపాయాలు తో ఏకంగా ఊళ్ళు కు ఊళ్ళే నిర్మించి ప్రతీ పేదవాడి సొంతింటి కళ నెరవేర్చడం జరిగింది అని,పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని,జగనన్న ఏ పథకం ప్రవేశ పెట్టిన అది పేదలకు మంచి చేసే విధంగా పాలన కొనసాగుతుంది అని,ప్రజలు పక్షాన నిలిచి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో వివక్ష చూపని పాలనకు శ్రీకారం చుట్టి ప్రతీ ఒక్కరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని,ఇదే ఆనందపురం మండలంలో వేములవలస లో పేదవారికి సొంతింటి కళ నెరవేర్చాలని చూస్తే ప్రతిపక్షాలు కోర్టు లో కేసు వేసి వారి కల ను కరిగేలా చేయడం జరిగింది అని,వారు పేదలకు మంచి చేయరు,చేసే వారిని చేయ నీయరు అని,ఈరోజు భీమిలి జోన్ లో జగనన్న కోలనీ ఇళ్ళు పట్టాలు పేదలకు అందివ్వడం జరిగింది అని,రాష్ట్రంలో ప్రజలంతా ఆయన పక్షాన ఉన్నారని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా కుట్రలు పన్నినా ఆరోపణలు చేసినా ప్రజలు చల్లని దీవెనలతో రాబోయే ఎన్నికల్లో విజయం తో ఆయన ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని,ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఇప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఎలక్షన్ ఒక్కరోజు ప్రతిపక్షాలు ప్రలోభ పెట్టే నామమాత్రపు డబ్బులకు ఆశ పడకుండా మీకు అన్నం పెట్టే జగనన్న పక్షాన నిలిచి భీమిలి లో రెండు మార్లు నన్ను యంయల్ఏ గా గెలిపించారని మూడో సారి కూడా ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ జోనల్ కమీషనర్ కె కనకమహాలక్ష్మి, జీవియంసి భీమిలి జోన్ 1 (1,2,34) వార్డు వైసిపి శ్రేణులు, అక్రమాని రామునాయుడు, కొప్పుల రమేష్, కొప్పుల ప్రభావతి, జి. వి. రమణ, ఉప్పాడ నాగేశ్వరరావు, శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి,జీరు వెంకట రెడ్డి,3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ, అల్లిపల్లి నర్సింగ రావు, వాసుపల్లి కొండబాబు, మైలపల్లి లక్ష్మణరావు, మధు నాయుడు, కొండ్రు సూరప్పడు, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఆయా ఆయా పదవుల్లో నాయకులు, సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు

# జననేత జగన్ ను కలిసిన భీమిలి నేత అవంతి



భీమునిపట్నం, మార్చి 07, మేజర్ న్యూస్ : అనకాపల్లి లో నాలుగో ఏడాది వైయస్సార్ చేయూత కార్యక్రమం కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

# జనసముద్రం తలపించిన ముఖ్య మంత్రి చేయూత సభ



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో గురువారం సీఎం చేతుల మీదుగా నిర్వహించిన వైఎస్సార్ చేయూత నాల్గవ విడత విడుదల కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. పిసినికాడలో సభా ప్రాంగణం చాలా తక్కువ, చిన్నది కావడంతో టెంట్ పరిధిలో వేసిన కుర్చీలు కేవలం 1200 మందికి మాత్రమే ఉండటంతో చాలా మంది ఎండలో నిలబడి చాలా సేపు ఉండిపోయారు. సభా స్థలం చాలా ఇరుకుగా ఉండడంతో హాజరైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై వందలాది మంది కార్యకర్తలు, లబ్ధిదారులు తాగడానికి నీరు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సభా స్థలం సరిపోవకపోవడంతో నిలబడిన గాలిఆడక వందలాది మంది సీఎం ప్రసంగం ప్రారంభించక ముందే వెనుతిరిగారు. రోడ్లపై నిలబడి ఎండకు మూర్చబోయి పర్కింగ్లో ఉన్న వాహనాల్లోకి వెళ్లి సేదతీరారు.

# తప్పని సరి అయితేనే పోలింగ్ బూత్ ను మార్చాలి

## -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి 7,మేజర్ న్యూస్ జిల్లాలో గల పోలింగ్ కేంద్రాల మార్పు తప్పనిసరి అయితేనే చేయాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి తాశీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో ఏఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం పేరు మార్పు చేయవచ్చు కానీ, భవనం పూర్తిగా పాడైనప్పుడే మార్చాలన్నారు. పోలింగ్ కేంద్రం మార్పునకు గురైతే చాలామంది ఓటర్లకు ఇబ్బంది కలుగుతుందని, అంతే కాకుండా సాంకేతికమైన సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. కాబట్టి పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. భవనం పోలింగ్ కు పనికి రాదని రూఢి చేసినట్లయితే, మార్పు అనివార్యమౌతుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, నర్సీపట్నం, నక్కపల్లి, మాడుగుల, చోడవరం, ఎలమంచిలి తాశీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (తెలుగుదేశం) కె.హరనాధబాబు(ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి.), శంకరరావు (సి.పి.ఐ.) ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. కె.రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



జలుమూరు మేజర్ న్యూస్ మార్చి 06: శ్రీముఖలింగేశ్వరడి ఆశీస్సులు మనందరిపై ఉండాలిజలుమూరు మండలలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని .. మళ్లీ రాష్ట్రం జగనన్న పాలనతో సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ ఆకాంక్షించారు. గురువారం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో శ్రీముఖలింగేశ్వర స్వామి వారి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని.. అందుకు ప్రజలందరి మద్దతు కావాలన్నారు. ఈ సందర్భంగా శ్రీముఖలింగం స్వామి, అలాగే మరియు నరసింహా స్వామీ వారి నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముందు శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య లు శ్రీముఖలింగేశ్వర స్వామి వారినీ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ అధ్యక్షులు బసవ రమణమూర్తి, కె హరిప్రసాద్, పాలక వర్గ సభ్యులు, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్ రావు, చింతాడ వెంకట్రావు, డీఎల్ డిఎ అధ్యక్షుడు నక్క తులసీదాస్, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు కనపల అరవింద్, దాము మన్మధరావు, వెలమల అసిరినాయుడు సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సచివాలయం రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి బొత్స సత్యనారాయణ



గరివిడి, విజయనగరం బ్యూరో జిల్లా మార్చి 7:(మేజర్ న్యూస్): గరివిడి మండలం దువ్వాం గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, దేవాడ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, ఆర్డీవో బి శాంతి, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, బొత్స సందీప్ తదితర నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

# తహశీల్దార్ రమణయ్య కుటుంబానికి రూ.50 లక్షలు చెక్కు అందజేత



శ్రీకాకుళం, మార్చి 7( మేజర్ న్యూస్) : విశాఖపట్నంలో ఇటీవల హత్యకు గురైన తహశీల్దార్ సనపల రమణయ్య కుటుంబానికి పెద్దపాడులోని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు క్యాంప్ కార్యాలయం వద్ద మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ చేతుల మీదగా మంత్రి ధర్మాన ప్రసాదరావు రూ. 50 లక్షల చెక్కుని గురువారం అందజేశారు. విశాఖపట్నం జిల్లా కొమ్మాది ప్రాంతంలో నివసిస్తున్న తహసీల్దార్ రమణయ్య గతనెల 3న దారుణ హత్యకు గురయ్యారు. రమణయ్య సొంతూరు శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం దిమ్మిలాడ. ఆయనకు భార్య అనూష, ఇద్దరు పిల్లలు చాన్విష(7), రియంత్(3) ఉన్నారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న వెంటనే మంత్రి ధర్మాన సోదరులు ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఇంట్లో ఒకరికి ప్రభుత్వోద్యోగం ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో స్వయంగా మాట్లాడి ఈ మేరకు రూ.50 లక్షల చెక్కుని గురువారం ఆయన భార్య అనూష కు అందజేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ తీవ్రశోకంలో ఉన్న తమ కుటుంబానికి సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కొండంత అండగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్, పలువురు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే వి కళావతి



సీతంపేట మార్చి 7మేజర్ న్యూస్ :సీతంపేట మండలం శిలగాం పంచాయతీ పరిధిలో వున్న గొయ్యిగూడ గ్రామం నుండి జోడుమానుగూడ గ్రామం వరకు రూ.50 లక్షల రూపాయల నిధులతో నిర్మితమైన సీసీ రోడ్ నీ గురువారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక అంచనా ల కమిటీ చైర్మన్ వి కళావతి ప్రారంభించారు. గ్రామాల్లో అభివృద్దే ధ్యేయం గా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని ఆమే అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి ప్రతినిధి రాము, సర్పంచులు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆర్థిక సాయం



రణస్థలం, మేజర్ న్యూస్:ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లావేరు మండలం గుమ్మడాం పంచాయతీ వేణుగోపాలపురం ఎస్సీ కోలని యువత ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ని కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. దీనిలో భాగంగా గురువారం వేణుగోపాలపురం గ్రామ ఎస్సీ కోలని పెద్దలు,యువతకు 20000/-వేల రూపాయలు ఆర్థిక సహాయమును ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ గారి చేతుల మీదుగా వారికి అందజేశారు. అగ్రహారం దళిత యువత ఎమ్మెల్యే కిరణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగిడి లక్ష్మణరావు,, రవి, సూర్యనారాయణ, చిన్న, ఎల్లయ్య, సూరి రాములు, వేణుగోపాలపురం గ్రామ ఎస్సీ కోలని గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

శ్రీకాకుళం, 7, మార్చి మేజర్న్యూస్ : జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు పిఠాపురం వేదికగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జీ తెలుగు నిర్వహించిందని మీడియా ప్రతినిధి తెలిపారు.అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగినకార్యక్రమం మార్చి 10 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానున్నదనియాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచిందని . జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్ ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారని దేవాలయాల సందర్శన నుంచి అభిమానుల ఇళ్లల ఆనందాన్ని పంచడం వరకు ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు చెరగని అనుభూతులు పంచారన్నారు

## సీతంపేటలో ఎస్టీ కమిషన్ చైర్మన్ విస్తృత పర్యటన

### మెరుగైన వైద్యం అందించండి వైద్యులకు ఆదేశాలు

### రాష్ట్ర ఎస్టి కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



సీతంపేట మార్చి 7మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుగురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో గల రోగులు యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నందు సిబ్బంది యొక్క పనితీరిని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో రోగులకు సరైన వైద్యం అందివ్వాలని వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సీతంపేటలో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క నిర్మాణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమాలలో భాగంగా ఎస్టి కమిషన్ చైర్మన్ గారితో పాటుగా పాలకొండ శాసన సభ్యురాలు శ్రీమతి విశ్వాసరాయి కళావతి,ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కల్పనా కుమారి, ఆసుపత్రి సూపరేండెంట్ శ్రీనివాస్ రావు, ఆదివాసీ సంఘ నాయకులు, ఉన్నత అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలోపలు అభివృద్ధి కార్యకమాలను

## ప్రారంభించిన ఎమ్మెల్యే కళావతి



సీతంపేట మార్చి 7 మేజర్ న్యూస్ సీతంపేట ఏజెన్సీలో గురువారం స్థానిక ఎమ్మెల్యే వి కళావవతి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు శిలగాంలో మూడు లక్షలు తో మంచి నీటి ట్యాంక్, కిండంగిలో 40లక్షలుతో గ్రామసచివాలయ భవనం,17.50లక్షలుతో విలేజ్ హెల్త్ క్లినిక్, సవర జజ్జువ గ్రామం నుండి గెద్దగూడ వరకు కోటి 30లక్షలుతో నిర్మించిన పనులను, గొయ్యి గూడ నుండి జోడుమాను గూడకు 50లక్షలుతో నిర్మించిన సిసి రోడ్డు ను ఎమ్మెల్యే కళావతి ప్రారంభించారు. అనంతరం కొండాడ లో నిర్మించిన నూతన చర్చిని ప్రారంభించారు. ఫాస్టర్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో వై సిపి సర్పంచులు, ఎంపిటిసిలు, ముఖ్య కార్యకర్తలు, చెర్చి ఫాధర్లు పాల్గొన్నారు

## ల్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



నరసన్నపేట 7 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలోని ఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లెక్చరర్స్ రత్నకుమారి ( కామర్స్), ఇందుమతి( హిస్టరీ) జలజాక్షి (ఎకనామిక్స్) లను కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఘనంగా సన్మానించిన ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాద రావు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, సమాజానికి దశ దిశ నిర్దేశం చేసే అనేక రంగాలలో మహిళా మణులు తమ ప్రతిభను చాటుతున్నారని, మహిళ సమాజంతో పాటు తన కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, అటువంటి స్త్రీలను గౌరవించవలసిన బాధ్యత అందరిపైన ఉందని మహిళల పట్ల చిన్న చూపు తగదని, మహిళలను అందరూ గౌరవించాలని అన్నారు. కళాశాల ఎ .డి, జి . వి జగన్నాథం మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరినీ సమానంగా చూడాలని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో స్త్రీలు రాణిస్తున్నారని, మగ పిల్లలు ఆడపిల్లలు అనే తేడా లేకుండాతల్లిదండ్రులు సమాన ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అనంతరముజువాలజీ లెక్చరర్, పాలిటిక్స్ లెక్చరర్ స్త్రీల అభివృద్ధి, సాధికారిత అంశాలపై ప్రసంగించారు. ఎల్ వి ఆర్ కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెనూ

## తప్పనిసరి:ఎంఈఓ,యు. శాంతారావు.



నరసన్నపేట మార్చి 7 (మేజర్ న్యూస్): నరసన్నపేట మండలంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నాపురం, మండల ప్రాథమిక పాఠశాల తెలగవలస పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం (జగనన్న గోరు ముద్ద)లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు. మండలంలోని అన్ని పాఠశాలలు మధ్యాహ్న భోజన ప్రభుత్వమేను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు అందించే భోజనములో నాణ్యతలో రాజీ పడకూడదని వంటగది పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘ

## క్యాలెండర్ ఆవిష్కరించిన కృష్ణ చైతన్య

నరసన్నపేట మార్చి 7 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతుకుర్తి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నాయి బ్రాహ్మణ సంక్షేమ క్యాలెండర్ ను ఆవిష్కరించిన యువ నాయకులు, బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. నాయి బ్రాహ్మణ కుల సంఘ సంక్షేమ భవన నిర్మాణానికి ఇటీవల స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన నిర్వహించడం జరిగిందని మీ సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కృష్ణ చైతన్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసంఘం ఉపాధ్యక్షులు జమ్ము చలపతిరావు,వీరస్వామి,సూర్యనారాయణ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీను వీడి 20 కుటుంబాలు వైసీపీలో చేరికలు

బొబ్బిలి: మార్చి 07 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తో సంతృప్తి చెంది తెలుగు దేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీ లో చేరుతున్నారు.ఈ మేరకు గురువారం బాడంగి మండలం పింద్రంగి వలస పంచాయతీ పరిధిలోగల రౌతువానివలస గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు సర్పంచ్ రావాడ తిరుపతి ఆధ్వర్యంలో బొబ్బిలిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి గురువారం గౌరవ స్థానిక శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు,చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమయ్యి స్వచ్ఛందంగా పార్టీలో చేరామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని ప్రజలు అదే విశ్వాసంతో జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన అన్నారు.పార్టీలో చేరిన వ్యక్తులు వివరారిలో రౌతు ఈశ్వరరావు, రౌతు చిన్నం నాయుడు, ఇజ్జడా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు,పింద్రంగి వలస గ్రామ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రిమూర్తి శివజయంతి ఉత్సవాలు



బొబ్బిలి మార్చి 07(మేజర్ న్యూస్) :బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో గురువారం నిర్వహించినటువంటి పరమ పవిత్రమైన 88వ త్రిమూర్తి శివజయంతి కార్యక్రమంలో బొబ్బిలి యువరాజా బేబీనాయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పరమ పిత శివ పరమాత్ముని జెండా ఎగురవేసి బ్రహ్మకుమారీస్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు శ్రేష్ఠ నిస్వార్ధ సమాజ నిర్మాణం కోసం ఎంతో ఉపయోగ పడతా యని కొనియాడారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి హాజరైన బ్రహ్మకుమారీస్ అందరికి శుభాభినందనలు తెలియచేసారు. తదుపరి సంస్థ ఇంచార్జి బి కె రాజేశ్వరి శివరాత్రి ఉపవాసం, జాగరణల ముఖ్య ఉద్దేశ్యం వివరిస్తూ ప్రస్తుత కలుషిత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరు తాము శిక్షణ ఇస్తున్న రాజయోగ మెడిటేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని, తన బిజీ షెడ్యూల్ లో పిలిచిన వెంటనే తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన బొబ్బిలి యువరాజా బేబీ నాయన కి ధన్యవాదములు తెలియచేసారు.

# సర్పంచుకు విలువనీయడం లేదు, సమావేశాలకు హాజరు కావడం లేదు



శృంగవరపుకోట, :మండలంలోని గోపాలపల్లి గ్రామ సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు తనకు సచివాలయ సిబ్బంది, వార్డ్ మెంబర్లు విలువనీయటం లేదని అదే విధంగా సచివాలయం ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సిబ్బంది వార్డు నెంబర్లు హాజరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, గురువారం సచివాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించుటకు మూడు రోజులు ముందు వార్డు మెంబర్లకి సచివాలయం సిబ్బందికి తెలియపరచామని కానీ గురువారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ముగ్గురు సచివాలయ సిబ్బంది మినహా మిగతా ఎవ్వరు హాజరు కాలేదని ఈ విషయాన్ని కనీసం సర్పంచికి కూడా తెలియపరచలేదని అన్నారు ప్రతి సమావేశాలకి మీరు ఇదే విధంగా ప్రవర్తిస్తున్నారని ఈ విషయమై గతంలో డిపిఓ కు, ఎంపీడీవో కి పలుమార్లు తెలియపరచడం జరిగిందని కాని వీరి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని సచివాలయ సిబ్బంది అయితే మరి సర్పంచుకు ఎటువంటి గౌరవ మర్యాదలు గాని సమాచారం గాని ఇవ్వకుండా వాళ్ళిష్టానుసారం గా ఉంటున్నారని అడిగితే సర్పంచ్ కి చెప్పనవసరం లేదు అని తిరిగి ఎదురు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# దేశ ఆర్థికప్రగతికి మహిళల ముందడుగే కీలకం



బొబ్బిలి మార్చి 07(మేజర్ న్యూస్) దేశ ఆర్థిక ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉందని మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సును , ప్రగతిని ఊహించలేమని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు. గురువారం ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో స్థానిక కెజివిబి, మరియు ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల లో పని చేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది 40 మంది మహిళలకు సత్కరించే కార్యక్రమాన్ని ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలను పట్టు కండువాలతో సత్కరించి ఉమెన్ హూ ఇన్స్ పైర్డ్ థి వరల్డ్ పుస్తకాలను బహుకరించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ ఆర్థికంగా మహిళలు బలోపేతం కావటానికి , మహిళా సాధికారత సాధించటానికి , దేశ ఆర్థిక రంగంలో మహిళలు కీలక భూమిక పోషించటానికి విధానాలలో మార్పులతో పాటు సామాజిక చైతన్యం,కుటుంబ ప్రోత్సాహంఎంతో అవసరమని అన్నారు.శాస్త్ర సాంకేతి రంగాలు అభివృద్ధి చెందినా విజ్ఞాన శాస్త్రం విస్తరించిన స్త్రీ ,పురుషుల మధ్య అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. మహిళలపై లైంగిక దోపిడీ దాడులు ,అక్రమ రవాణా నిత్యకృత్యమైనదని అన్నారు. వీటికి ప్రభుత్వాలు, సమాజం అడ్డువేయక పోతే మహిళలు,వారి జీవనం తీవ్ర ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రతి స్త్రీ విద్యావంతులు కావాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో కె జి బి వి ప్రిన్సిపాల్ స్వప్న, జి జి హెచ్ స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యశోద సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ :- న్యూఢిల్లీ లోని గాంధీ పీస్ ఫౌండేషన్ హాల్లో ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సదస్సులో ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఎఫ్ ఎన్ ఎస్ ని స్వర్గీయ జార్జ్ ఫర్నేండెజ్ స్థాపించారు. దీని ద్వారానే ఝూర?ండ్, ఛత్తీస్గర్, ఉత్తరాఖండ్ మరియు తెలంగాణా రాష్ట్రాలు ఏర్పడ్డాయని వక్తలు తెలిపారు.2047 సంవత్సరం నాటికి 75 రాష్ట్రాలు వుండాలని, దానికోసం పని చేస్తుందని ఎఫ్ ఎన్ ఎస్ అధ్యక్షులు తోమార్ బాబా తెలియజేశారు.ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ 2024 ఎన్నికల్లో 53 ఎమ్మెల్యే మరియు 8 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుందని మెట్ట రామారావు సభికులకు తెలియజేశారు.భారత్ అలయన్స్ నిర్మాణం గురించి డాక్టర్ సుధీర్ అగర్వాల్ చెప్పారు. ఎన్ డి ఏ మరియు ఇండియా అలయన్స్ కు ధీటుగా భారత్ అలయన్స్ రూపొందుతుందని తెలియజేశారు.అలియన్సలో వున్న పార్టీలు ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ కి ఈ ఎన్నికల్లో సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సుధీర్ అగర్వాల్ సానుకూలంగా స్పందించి సహకరిస్తామని భరోసా ఇచ్చారు

# ఉచిత మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన



మక్కువ మార్చి 7,మేజర్న్యూస్):మండలంలోని పనసభద్ర పంచాయతీలోని దుగ్గేరు గ్రామంలోనున్న మార్కెట్ యార్డులో గురువారం గిరిశిఖర ప్రాంతాలలో ఉన్న 14 గ్రామాలు గిరిజనులు ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఈ మెగా వైద్య శిభిరం విజయనగరం మిమ్స్ హాస్పటల్ వైద్య సిబ్బంది గిరిజనులకు ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేశారు. ఈ మెగా వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మన్యం జిల్లా యస్పి విక్రాంత్ పాటిల్ హాజరై పలు సూచనలు సలహాలును అందజేశారు. అనంతరం పేద గిరిజనులకు దుప్పట్లు, దోమతెరలు, యువతకి వాలీబాల్ కిట్లును అందజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎ ఎస్పి సునీల్ ఒరన్, మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి, పంచాయతీ సర్పంచ్ శ్రీధర్పు నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ జేఏసీ సహకార్యదర్శి యం గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ లో టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభించిన బేబీ నాయనా



బొబ్బిలి: మార్చి 07 (మేజర్ న్యూస్):బొబ్బిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వచ్చే మెజారిటీ అధిక శాతం బొబ్బిలి పట్టణం ఇందిరమ్మ కాలనీ నుంచే ప్రారంభంకావాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబినాయన) పిలుపునిచ్చారు. గురువారం ఇందిరమ్మ కాలనీలో తెర్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే తెంటు రాజా, బేబీ నాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.తెలుగుదేశంపార్టీకి ఇందిరమ్మ కాలనీ లో బలమైన కార్యకర్తలు ఉన్నారని అన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ తెలుగుదేశం- జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో సినియర్ టిడిపి నాయకులు సుంకరి సాయి రమేష్,,ఇందిరమ్మ కాలనీ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు ఆగేనా! లేదు సాగేను !.

నరసన్నపేటమార్చి 7 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలో స్థానిక పైడితల్లి అమ్మవారు ఆలయం వాటర్ ట్యాంక్ పక్కన అనధికార నిర్మాణం జరుగుతున్న సమాచారాన్ని తెలుసుకున్న మేజర్ పంచాయితీ ఈవో, వీఆర్వో ఆ ప్రాంతానికి చేరుకొని నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించి,వేసిన "బేస్ మెంట్ " ను తొలగించే ప్రయత్నం చేశారు. ఇటువంటి నిర్మాణాలు నరసన్న పేట పంచాయతీ పరిధిలో నిరంతర ప్రక్రియలో భాగంగా జరుగుతూనే ఉన్నాయి. వాటిని ఆపే ప్రయత్నంలో మొదట ఉత్సాహం చూపే గ్రామపంచాయతీ సిబ్బంది వాటి గురించి పట్టించుకోకుండా ఉండడంవల్ల చాలా అనాధికార నిర్మాణాలు జరిగిపోయాయి. చెరువుగట్లు ఆక్రమణలు , ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలుఅధికంగా జరుగుతున్నా యని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చూసి చూడనట్టు వ్యవహారించే వ్యవ స్థలతో ప్రభుత్వ ఆస్తులు దుర్వినియోగం అవుతున్నాయని వాపో తున్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ముందు ఉండవలసిన అధికారులు, నాయకులు ఆక్రమణదారులకు సహకరిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పగడ్బందీలుగా ఎన్నికలు ఏర్పాట్లు చేయాలి



రాంబద్రపురం సూర్య న్యూస్ మార్చ్ 7 త్వరలో జరుగునున్న ఎన్నికల ఏర్పాట్లు పగడ్బందీ పగడ్బందీగా నిర్వహించాలని తశిల్దర్ ఆకుల సులోచన రాణి సూచించారు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆమె బి ఎల్ వో లు రూట్ ఆఫీసర్లు శాఖా కార్లు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు పోలీస్ స్టేషన్ వద్ద విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం త్రాగునీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే రూట్ కు సంబంధించిన ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చూడాలని కోరారు సౌకర్యాలపై ఇప్పటినుంచి సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో హెచ్ డి టి సుబ్బారావు పాల్గొన్నారు

## వికలాంగుల మహాగర్జన సభను

# విజయవంతం చేయండి

**- దివ్యాంగుల సేవాసంఘం సభ్యులు**



ఆరిలోవ, మార్చి 7( మేజర్ న్యూస్ ) ఈనెల 9న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో నిర్వహించే వికలాంగుల చలో అమరావతి మహా గర్జనకు పెద్ద ఎత్తున దివ్యాంగులు హాజరై మద్దతు తెలపాలని వికలాంగుల హక్కుల పోరాటసమితి విశాఖ జాతీయ కోర్ కమిటీ సభ్యులు మారేడుపూడి రమేష్ బాబు, జిల్లా సెక్రటరి శెట్టి కోరారు. దివ్యాంగులకు ఇస్తున్న 3వేల రూపాయల పెన్షన్ ను 6వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం ఆరిలోవలో దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అయన హాజరై వికలాంగుల సమస్యల పరిష్కారానికి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి దివ్యాంగులు హాజరవుతారని తెలిపారు. దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు మాట్లాడుతూ వికలాంగుల మహాగర్జనకు తాము పూర్తి సంఘీభావం తెలుపుతున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలంగా దివ్యాంగులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మహాగర్జనతో నైనా ప్రభుత్వాలు కళ్లుతెరిచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో వేటూరి శ్రీనివాసరావు, వీరభద్రం భుజంగరావు, బాలు, లక్ష్మణ్, గంగరాజు, మురళి, అప్పలరాజు, గురుమూర్తి, మోహన్, నరసింహారావు, నరసింహారావు, రఘునాథ్ పండ, నాగేంద్ర, శ్రీనివాస సాహు, అమ్ములు, స్వర్ణ, బంగారమ్మ, సత్యవతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో వలంటీర్లకు డిప్యూటీ మేయర్ వందన కార్యక్రమం



అక్కయ్యపాలెం,మార్చి 7 మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 46వ వార్డు పరిధిలో ఉన్న మధురనగర్, కస్తూరినగర్, శాంతినగర్, సంజీవయ్య కాలనీ సచివాలయంలో వలంటీర్లు గా విధులు నిర్వహిస్తున్న 105 మందికి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ చేతుల మీదుగా వందన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అద్భుతమైన సేవాకార్యక్రమాలు చేస్తున్న వలంటీర్లను అభినందించారు. ఇకమీదట రానున్న కాలంలో కూడా ఇటువంటి సేవాకార్యక్రమాలు కొనసాగించాలని వలంటీర్లను కోరారు. ఉత్తరనియోజకవర్గంలో46వ వార్డులో ఉన్న 5 సచి వాలయాలకు 4సచివాలయలకున్ 4 సేవా వజ్ర అవార్డులు రావడం ఎంతో గమనార్హం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో అఫ్సన్ మెంబర్ సేనాపతి అప్పారావు, ఎ పి డి పద్మావతి,సి ఓ వరలక్ష్మి, బి వి నారాయ ణరెడ్డి, లావణ్య, రమణ ఆయా సచివాలయ వలంటీర్లు, సిబ్బంది పాల్గొ న్నారు.

### పోతురాజు బాబు ఉత్సవాలకు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలి

రావికమతం మార్చి 7 మేజర్ న్యూస్: లక్షలాది భక్తులు తరలివస్తున్న పోతురాజు బాబు ఉత్సవాలకు పోలీస్ శాఖ సూచించిన ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు కోరారు. గురువారం రాత్రి విలేఖరులతో మాట్లాడుతూ దొండపూడి చెక్ పోస్టు నుంచి కళ్యాణపులోవ ఆలయం వరకు ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి మాత్రమే అనుమతి ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు తిరుగు ప్రయాణంలో అర్జాపురం కాలువ గట్టు దారిలో మాత్రమే వెళ్లాలని తెలియజేశారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ఇవ్వదమని ఏర్పాట్లు చేసామని భక్తులు సహకరించాలని కోరారు. క్యూ లైన్ లోను, రిజర్వాయర్లో స్థానాలు చేసే దగ్గర పోలీసు సూచనలు విధిగా పాటించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వార్డు వాలంటీర్లు - కె.కె రాజు

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖపట్నం నియోజవర్గం 45,46,47,55వార్డుల వాలంటిరీలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంప్రభుత్వం అందుస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధులులా వాలంటీర్ల పాత్ర కీలకమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు అన్నారు. ఈమేరకు 45,46,47,55వార్డుకు సంబంధించి జీవీఎంసీ జోన్ -5 ఆధ్వర్యంలో గురువారం షాదీ ఖానా కళ్యాణమండపంలో నిర్వహించిన వాలంటిరీలకు సేవా మిత్ర,సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం వేడుకల్లో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గసమన్వయకర్త కె.కె రాజు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు వాలంటీరీలకు సేవా పురస్కారాలను వారిచేతుల మీదుగా అందజేశారుఈ సందర్భంగా కె కె రాజు మట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఒక్క రూపాయి సైతం అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్న



ఘనత వాలంటరీలకే దక్కుతుందన్నారుఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పార్టీ మండలఅధ్యక్షులు కట్టుమురి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హునుక్, స్టాండింగ్ కమిటీ మెంబెర్ కంటిపాము కామేశ్వరి,కార్పొరేటర్ కె వి యన్ శశికళ,కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డ్ అధ్యక్షుడు పైడి రమణ, కన్వీనర్ వసంతల అప్పారావు పద్మావతి,మరియు భద్రి, సురేష్,రమేష్,భరత్ వల్లి, నాయకులు,కార్యకర్తలు లు,సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమర్, భరత్ నాకు సొంత తమ్ముళ్లు.



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: అమర్, భరత్ ఇద్దరూ నాకు సొంత తమ్ముళ్లు లాంటివాళ్ళు అని అమర్ ను గుండెల్లో పెట్టుకొని భవిష్యత్ లో ఇంకా మరింత మంచి చేస్తాను అని భరత్ ను మీ ముందు నిలబెడుతున్న ఆశీర్వదించండి, గెలిపించండి అని సీఎం జగన్ మోహన రెడ్డి అన్నారు. అనకాపల్లిని మరింత అభివృద్ధి చేసుకోవడంలో మీరూ కూడా భాగస్వామ్యంకండి అని క్యాడర్ కి సీఎం పిలుపు నిచ్చారు.

### వాకర్స్ ఆధ్వర్యంలో వెంపాడ శ్రీనివాసరెడ్డికి సత్కారం



భీమునిపట్నం, మర్చి 07, మేజర్ న్యూస్ : భీమిలి సాగర్ అసోసియేషన్ అఫ్ వాకర్స్ (సా), జమ్మి చెరువు అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ వారి ఆధ్వర్యంలో "వి .ఎస్. ఆర్. ఫ్యామిలీ" వెంపాడ శ్రీనివాస రెడ్డి సోదరుని కి "మానవ సేవే ం మాధవ సేవ" అదే పరమావధిగా భావించి ఎన్నో ఎన్నెన్నో కుటుంబాలు కు నిత్యావసర సరుకులను ఏర్పాటు చేస్తున్న నిస్వార్థ పరుడు గా కొనియాడారు. మంచి సంకల్పం తో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి వెంపాడ శ్రీనివాస రెడ్డి కి చిరు సత్కారం చేయడమైనది. ఈ కార్యక్రమం లో వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఉత్తరాంధ్ర ఇష్ట దైవం పోతురాజు బాబు జాతర ప్రారంభం



రావికమతం మార్చి 7 మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాల భక్తులకు అత్యంత ప్రతిపాత్రమైన ఇష్టదైవం కళ్యాణ పోతురాజు బాబు ఉత్సవం శుక్రవారం ప్రారంభించేందుకు ఎండోమెంట్ శాఖ భారీ ఏర్పాట్లు చేసింది. మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపు లోవలో కొలువుతిరిన పోతురాజు బాబు ఉత్సవాలు మూడు రోజులు పాటు కొనసాగే ఉత్సవాలకు మూడు లక్షల మంది పైగా భక్తులు తరలివస్తారని అంచనా.ప్రతి ఏటా శివరాత్రికి కొత్తగా పెళ్లయిన దంపతులు, అన్యోన్య దాంపత్యానికి, సంతానం లేని దంపతులు సంతాన ప్రాప్తికి, కోరిన కోరికలు తీరాలని ఇతర వర్గాలకు చెందిన భక్తులు ఇక్కడకు తరలి రావడం ఆనవాయితీ. ఇక్కడ రిజర్వాయర్లో స్నానమాచరించి పెద్దింటి అమ్మను దర్శించుకుంటే సంతాన ప్రాప్తి, పోతురాజు బాబును దర్శించుకుంటే కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తులు విశ్వాసం. భక్తుల సౌకర్యార్థం రవాణా సౌకర్యానికి దొండపూడి నుంచి కళ్యాణపులోవ వరకు 50 బస్సులను ఆర్టీసీ నడుపుతుంది. పారిశుధ్యం పనులు పంచాయతీరాజ్ శాఖ త్రాగునీటి సౌకర్యం గ్రామీణ నీటి సరఫరా విభాగం సమకూర్తుంది. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు కొత్తకోట సిఐ ఆధ్వర్యంలో 350 మంది సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. రిజర్వాయర్లో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అగ్నిమాపక శాఖ గజఇతగాళ్లు పహారాకు నియమించారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఇక్కడికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

### క్రీడలకు పెట్టింది పేరు అనకాపల్లి దిబ్బవీది కొబ్బరితోట.

అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్: క్రీడలకు పెట్టింది పేరు అనకాపల్లి దిబ్బవీది కొబ్బరితోట అని, క్రీడలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రసిద్ధి చెందిందని స్థానిక ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ అన్నారు. దిబ్బవీధి కొబ్బరి తోటలో అనకాపల్లి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురు, శుక్రవారాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథి రఘునాథ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నదని అన్నారు. క్రీడాకారుల కోరిక మేరకు ఏడాదిలో రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించేందుకు తన వంతు ప్రోత్సాహం అందజేస్తామని ప్రకటించారు. అనకాపల్లిలో వాలీబాల్ క్రీడాకారులు అనేక మంది ఉన్నారని, మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని, యువకులు క్రీడలపట్ల దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడలు దోహదపడతాయన్నారు. మరో అతిధి కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ క్రీడలకు ప్రసిద్ధి చెందిందని, క్రీడాకారుల నిర్వహణకు జీవీఎంసీ తరఫున తన వంతు స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో కొబ్బరి తోటలో



ప్రహరీ నిర్మాణానికి సహకారం అందించాలని క్రీడాకారుల కోరారని, జీవీఎంసీ తరఫున తప్పకుండా అది కార్యరూపం దాల్చితోందనిహామీ ఇచ్చారు. క్రీడల నిర్వహణకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్, సామాజిక వేత్త గంటి రవి కుమార్, జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణ, పోటీల నిర్వహకులు ఎల్లపు గోవిందా, బుద్ధ శివ, పెంటకోట చిన్న, విల్లూరి ప్రసాద్, కేఎం నాయుడు, ఆళ్ల సంతోష్, ఎల్లపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మొదటి మ్యాచ్లో పాల్గొన్న ఎలమంచిలి అనకాపల్లి జట్లను నిర్వాహకులు, ముఖ్యఅతిథి రఘునాథకు పరిచయం చేశారు. పోటీలకు రెఫరీల్ గా, గిరి మోహన్రావు వ్యవహరించారు.

# లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**మద్యనిషేధాన్ని ఆటకెక్కించిన జగనన్న**
**మనువాద రాజకీయాలను ప్రతిఘటించాలి**
**మహిళా హక్కులను కాలరాస్తున్న పాలకులు**
**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల**

విశాఖపట్నం, మార్చి 7 మేజర్‌న్యూస్: లౌకిక ప్రజాస్వామ్యన్నీ పరిరక్షణకు, మహిళా హక్కుల రక్షణకు, మనువాద రాజకీయాలను ఎదుర్కొనేందుకు మహిళలు నడుం బిగించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా సమితి అధ్వర్యంలో ప్రదర్శన, మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జీవీఎంసి గాంధీ విగ్రహం నుండి గురువార విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమల మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న మహిళా హక్కులను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ వ్యవస్థలు వ్యవహరిస్తున్న తీరువల్ల హక్కులు ఆరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తున్నాయి. 77 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో నేటికీ మహిళలు హింసకు గురవుతున్నారని సమాజంలో సగ భాగం ఉన్నటువంటి మహిళలు ద్వితీయ పౌరులుగానే చూడబడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్పించి నిర్ణయాధికారంలో మహిళలను భాగస్వాములు చేయడం లేదని ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్న ఆచరణలో



రావడం లేదని, నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రానున్న ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మద్య నిషేధం మరిచిన జగనన్న

తాము అధికారంలోకి రాగానే రాష్ట్రంలో దశలవారీగా మద్యనిషేదం అని ప్రలోభాలు పలికి మహిళా ఓట్లతో గద్దెనెక్కిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే మద్యనిషేదం ఆటకెక్కించి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని విమర్శించారు. మద్యం మత్తులో మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరుగుతున్న,చెల్లమ్మ అక్కల తాళిబొట్లు తెగుతున్న జగనన్నను పట్టడం లేదుగాథ మద్యంను ప్రధాన ఆదాయ వనరుగా చేశారని ఆరోపించారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీమతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టి ప్రజలను భయాందోళనకు గురిచేస్తు బీజేపీ పరిపాలన చేస్తోందని, మనుధర్మాన్ని, సనాతన ధర్మాన్ని పెంచిపోసిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి బీజేపీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కె. వనజాక్షి ప్రధాన కార్యదర్శి ఎంపి బేగం, ఉపాధ్యక్షురాలు ఏ దేవుడమ్మ, అన్నపూర్ణ, సహాయ కార్యదర్శులు, గాయత్రి అరుణ, కోశాధికారి జి జయ ,బి

## ఐక్యరాజ్య సమితికి 'ఆంధ్రప్రదేశ్ మహిళా' ఉమెన్స్ డే సదస్సుకు జయశ్రీ, పద్మజ



విశాఖపట్నం, మార్చి 7 మేజర్‌న్యూస్:ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి కె.జయశ్రీ రెడ్డి, మహిళా%--%శిశు సంక్షేమ సలహాదారు శ్రీమతి నారమల్లి పద్మజలకు అవకాశం లభించింది. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యలయంలో, యు.ఎన్.వుమెన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాల్లో... ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారి నేతృత్వంతో గత 58 నెలలుగా ఏపీలో మహిళా సాధికారతకు జరిగిన కృషిని వివరిస్తామని వీరిద్దరూ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల స్థితిగతుల మీద, మార్చి 11 నుంచి 22 వరకు ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం విస్తృత స్థాయి సదస్సును నిర్వహిస్తోంది. కమిషన్ ఆన్ స్టాటస్ ఆఫ్ ఉమెన్ మీద జరిగే ఈ 68వ సదస్సులో ప్రభుత్వాల నుంచి, ఐక్యరాజ్య సమితి అనుబంధ విభాగాలు%--% ఎన్‌జీవోల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అమ్మ గర్భంలో బిడ్డ నుంచి పండు ముసలి వయసు స్త్రీల వరకు... ప్రతి దశలోనూ మహిళల సమగ్ర అభివృద్ధి మీద ఎంతగా శ్రద్ధ చూపుతోందో వివరించే డాక్యుమెంటరీని మిగతా ప్రపంచంతో పంచుకుంటామని... అన్నలా ఆదరించే నాయకత్వం ఉన్న సమాజాల్లో మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా సాధికారతలతో పాటు... దిశ ద్వారా భద్రత కూడా ఎంతగా లభిస్తోందో తెలియజేస్తామని వీరు అన్నారు. జగనన్న అమ్మ ఒడి వంటి స్కీమ్‌ను మిగతా సమాజాలు కూడా అనుసరించాలనిబీ ఒక వైయస్సార్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ చేయూత, 31 లక్షల ఇళ్ళ పట్టాల పంపిణీబీ 22 లక్షల ఇళ్ళ నిర్మాణం... వీటితో పాటు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన... ఇలా ప్రతి కార్యక్రమంలోనూ తల్లి పేరిట ప్రయోజనాల్ని బదలాయించటం ద్వారా... వారిని ఎంటర్‌ప్రెన్యువర్లుగా మార్చటం ద్వారా గత అయిదేళ్ళలో ఏపీలో జరుగుతున్న మహిళా సాధికారత విప్లవాన్ని ప్రపంచం దృష్టికి తీసుకు వెళతామని శ్రీమతి జయశ్రీ, శ్రీమతి పద్మజ తెలియజేశారు!

## శ్రీ కనకమహాలక్ష్మీ ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, మార్చి 7, మేజర్‌న్యూస్:సహస్ర తులసి పూజశ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి లక్ష్మీవారం నిర్వహించు సహస్ర తులసి పూజ నేటి ఉదయం: 8.00 గంటలకు నిర్వహించబడినది. ఈ పూజ రుసుము రూ. 1500/-లు చెల్లించి పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. పంచామృతాభిషేకం:-శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 10 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ. 1000/-పై ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, కోడ్ 0806081లో చెల్లించవచ్చును. ఈ రోజు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి మరియు సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ కే. తిరుమలేశ్వర రావు, గారు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికే ప్రాధాన్యత

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం మార్చి 7 : విశాఖ నగరాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె గాజువాక జోన్ 69, 72, 75, 86 వార్డుల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీబాయి, జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర్ మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు పరిపాలన రాజధానిగా రూపం చెందేందుకు ముఖ్యమంత్రి సంకల్పించారని తెలిపారు. అలాగే 63,64,65,74,75 వార్డులలో బి సి రోడ్డు తదితర ప్రాంతలలో సుమారు రూ.49.60 లక్షల వ్యయంతో డివైడర్ కు మరమ్మత్తులు పెయింటింగ్ పనులు కొరకు, 69 వ వార్డు నాతయ్యపాలెం, హరిజన జగ్గయ్యపాలెం, చుక్కవానిపాలెం, తుంగ్లా%శీ% తదితర ప్రాంతాలలో సుమారు రూ.1.61 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, కాలువలు బీటీ రోడ్లు, ఆర్ సి సి కల్వర్టులు నిర్మాణానికి, 72వ వార్డు కృష్ణదేవరాయుల నగర్, చైతన్య నగర్, ఉడా కాలనీలోని వినాయక నగర్, అయ్యన్నపాలెం, నెల్లిముక్కు తదితర ప్రాంతాలలో సుమారు రూ .1.88 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు కాలువలు బీటీ రోడ్లు కమ్యూనిటీ హాల్ లు సాదిక్ ఖాన్ నిర్మాణానికి, 86వ వార్డు పక్కిర్ టకియా దర్గ, ఉడా ఫేస్, బాలాజీ నగర్, కూర్మన్నపాలెం, సాయిరాం నగర్, చిన్న యాతపాలెం, సాయి బాలాజీ నగర్ తదితర



ప్రాంతాలలో సుమారు రూ.1.35 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు కాలువలు కల్వర్టులు బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గాజువాక ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని, కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో గాజువాక అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు , అయా వార్డ్ కార్పొరేటర్లు పులి ఝాన్సీ లక్ష్మిభాయ్, లేల కోటేశ్వరరావు, స్టాలిన్, కాకి గోవింద రెడ్డి వైయస్ఆర్సిపి వార్డ్ ఇన్చార్జ్ సన్నీ, వాసు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, గాజువాక నియోజక వర్గ సమన్వయ కర్త ఉరుకూటి చందు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



విశాఖపట్నం, మార్చి 7 మేజర్‌న్యూస్:వివేకానంద సంస్థ సభ్యురాలు ఉమాదేవి నవరత్నాల్లో భాగంగా స్వామి వివేకానంద సంస్థ సభ్యురాలు ఉమాదేవి ఘనంగా సన్మానించి సంస్థ వారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ సేవలలో అలుపెరగకుండా, అహర్నిశలు సేవలు అందిస్తున్న మహిళా సభ్యురాలు, ప్రధాన కార్యదర్శి ఉమాదేవి గారిని నవరత్నాల్లో భాగంగా, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి టి లక్ష్మీ గారి చేతుల మీదగా సన్మానం నిర్వహించారు. నవరత్నాలు పేరుమీద ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారి సేవలలో భాగస్వామ్యం అయినందుకు గర్వంగా ఉందని, ఈ విజయం మా మహిళా సభ్యులు అందరిదీ అని ఆమె తెలియజేస్తూ ఈ సందర్భంగా వివేకానంద వారికి, సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, రత్న, రాణి, సావిత్రి, సంస్థ అధ్యక్షులు అప్పారావు,%బాజవీజు% వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాప్ కుమార్ నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.